ప్రజాశక్తి
మంగళవారం 20 ఫిబ్రవరి 2024
8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా

నేడు సిపిఎం, సిపిఐ రాష్ట్ర సదస్సు

విజయవాడ: రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపిని, ఆ పార్టీతో జతకడుతున్న టిడిపి, జనసేన కూటమిని, నిరంకుశ వైసిపి విధానాలను వ్యతిరేకిస్తూ సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నట్లు ఆయా పార్టీల నాయకులు తెలిపారు. విజయవాడ గవర్నరుపేటలోని రాఘవయ్య పార్కు వద్ద గల ఎంబివికెలో ఉదయం పది గంటలకు జరిగే సదస్సులో భావసారుప్యత కలిగిన కలిసి వచ్చే శక్తులంతా హాజరుకావాలని కోరారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోరుకునే పార్టీలు, సంఘాలు, సంస్థలు, వ్యక్తులు, శక్తులు ఈ సదస్సులో పాల్గొని ఉమ్మడి గళం వినిపించాలని పేర్కొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఢిల్లీరావు

ఎన్నికల విధుల్లో అవగాహన, ప్రణాళిక ముఖ్యం

- ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు
- ఎఆర్‌ఒల రెండో విడత శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్

విధివిధానాలపై స్పష్టమైన అవగాహన, పటిష్ట ప్రణాళిక అమలు ద్వారా ఎన్నికల విధులను విజయవంతంగా నిర్వర్తించవచ్చని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. విజయవాడలోని మేరీస్ స్టెల్లా కాలేజీ సమావేశ మందిరంలో అసెంబ్లీ నియోజకవర్గాల అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ (ఏఆర్‌వో)లకు రెండో విడత సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ సోమవారం ప్రారంభమైంది. తూర్పుగోదావరి, గుంటూరు, బాపట్ల, పల్నాడు, కృష్ణా, ఏలూరు, ఎన్‌టిఆర్, ప్రకాశం జిల్లాల ఏఆర్‌వోలకు ఐదు రోజుల శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో జాతీయస్థాయి మాస్టర్ ట్రైనర్లు కుముద్ కుమార్ ఝా, జీఆర్ హరిశిల్పలతో పాటు కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, డిప్యూటీ సీఈవో ఎస్.మల్లిబాబు, ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి జాతీయస్థాయి మాస్టర్ ట్రైనర్లు ఇచ్చే శిక్షణను ఏఆర్వోలు (మిగతా 6లో)

రిజిస్ట్రేషన్ బాదుడు!

- భూముల విలువ పెంపుతో భారం
- తగ్గిన డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్లు
- భూ లావాదేవీల్లో మందగమనం

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

ఆదాయం పెంపు కోసం ప్రజలపై ప్రభుత్వం అనేక రకాల భారాలు మోపుతోంది. భూముల విలువ పెంచడంతో సామాన్యులకు భూములు రిజిస్ట్రేషన్ చేయించుకోవడం భారంగా మారింది. ఈ నేపథ్యంలో గత ఆర్థిక సంవత్సరంతో పోల్చితే ఈ ఏడాది రిజిస్ట్రేషన్ లావాదేవీలు నిర్వహించుకున్న వారిపై రూ.35.79 కోట్ల భారం పడింది. మరోపక్క భూముల లావాదేవీల్లో మందగమనం ఏర్పడి గతేడాదితో పోల్చితే రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది.

కృష్ణాజిల్లాలో 13 రిజిస్ట్రేషన్ కార్యాలయాల పరిధిలో ఈ ఏడాది అత్యల్పంగా 20 శాతం నుంచి అత్యధికంగా 30 శాతం భూముల విలువను ప్రభుత్వం పెంచింది. గతేడాది ఎకరం రూ.10 లక్షలు ఉన్న వ్యవసాయ భూముల విలువ రూ.12 లక్షల నుంచి 13 లక్షలకు పెరిగింది. ఈ పెరిగిన ధరలను ఆధారం చేసుకుని సేల్ డీడ్‌పై ఒక శాతం, గిఫ్ట్ డీడ్‌పై రెండు శాతం, పార్టీషన్ డీడ్‌పై సమాన వాటాలకు ఒక శాతం, అదనపు వాటా ఉన్న వారికి మూడు శాతం, రుణాల కోసం ఆస్తులు మార్టిగేజ్‌కు ఐదు శాతం చొప్పున రిజిస్ట్రేషన్ ఫీజులు వసూలు చేశారు. ఫీజుల ధరల్లో మార్పులేకపోయినా భూముల విలువ పెరగడంతో రిజిస్ట్రేషన్లు భారంగా మారాయి.

పది నెలల్లో రూ.35.79 కోట్ల భారం

2022-23 ఆర్థిక సంవత్సరం పది నెలల కాలంలో జిల్లాలోని రిజిస్ట్రేషన్‌ల ద్వారా ప్రభుత్వానికి రూ.276.11 కోట్ల ఆదాయం వచ్చింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.311.90 కోట్ల (మిగతా 6లో)

గుడివాడ వైసిపిలో అసమ్మతి

అభ్యర్థి హనుమంతరావు అంటూ బ్యానర్లు ఏర్పాట్లు

ప్రజాశక్తి-గుడివాడ

గుడివాడ వైసిపిలో అసమ్మతి బయటపడింది. గుడివాడ వైసిపి అభ్యర్థిగా ఎంపిక కాబోతున్న హనుమంతరావుకు శుభాకాంక్షలంటూ సోమవారం ఉదయానికల్లా ప్రధాన కూడళ్లలో బ్యానర్లు ఏర్పాటు చేయడంతో గుడివాడ ప్రజలు ఒక్కసారిగా అవాక్కయ్యారు. వైసిపి జిల్లా ఉపాధ్యక్షునిగా కొనసాగుతున్న మండలి హనుమంతరావుకు సిఎంఒ నుండి పిలుపు వచ్చిందంటూ ఫోన్లలో వైసిపి నేతల గుసగుసలాడుకోవడం హాట్ టాపిక్‌గా మారింది. అంతే కాకుండా హనుమంతరావుకు శుభాకాంక్షలు చెబుతూ సోషల్ మీడియాలో ప్రచారం కొనసాగింది. అయితే మండలి హనుమంతరావు వైఎస్ఆర్ కుటుంబానికి వీర విధేయుడుగా గుర్తింపు ఉంది. కాపు సామాజిక వర్గం నుండి వచ్చిన ఆయన పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గుడివాడలో తనకు సీటు లేదంటూ జరుగుతున్న ప్రచారంపై ఎమ్మెల్యే కొడాలి నాని స్పందించారు. గుడివాడలో ఎవరు పోటీ చేయాలో సిఎం జగన్ నిర్ణయిస్తారని, రామోజీ, రాధాకృష్ణ, బిఆర్ నాయుడు కాదని అన్నారు. రాష్ట్రంలో ఇంకా సీట్లు ప్రకటించనివి 105 ఉన్నాయన్నారు. వినేవాడు తెలుగు తమ్ముళ్లైతే... చెప్పేవాడు చంద్రబాబులా ఎల్లో మీడియా కథనాలు ప్రసారం చేస్తుందన్నారు. గన్నవరం నుండి కూడా వల్లభనేని వంశీనే పోటీ చేస్తారని, కుట్రలు కుతంత్రాల్లో భాగంగానే తనకు, వంశీకి సీటు లేదని అసత్య ప్రచారాలు చేస్తున్నారని చెప్పారు.



గుడివాడలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

వేధింపులు ఆపండి... గుర్తింపు కార్డులివ్వండి

విజయవాడలో వీధి వ్యాపారుల ప్రదర్శన, ధర్నా

కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న వీధి వ్యాపారులు

విజయవాడ: మున్సిపల్, పోలీసు అధికారుల వేధింపులు ఆపాలని, గుర్తింపు కార్డులివ్వాలని, రుణాలివ్వాలని కోరుతూ విజయవాడలో వీధివ్యాపారులు సోమవారం ప్రదర్శన, ధర్నా నిర్వహించారు. విజయవాడ హాకర్స్ అండ్ తోపుడుబండ్ల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో బీసెంట్ రోడ్డు నుంచి ప్రారంభమైన ప్రదర్శన కలెక్టర్ కార్యాలయం వరకు సాగింది. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్ ఢిల్లీరావుకు వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ సందర్భంగా చిరు వ్యాపారులకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మద్దతు తెలిపి మాట్లాడుతూ చిరు వ్యాపారులకు ఇచ్చిన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయన్నారు. బడా కంపెనీలు, ఆన్‌లైన్ వ్యాపారం, ప్రభుత్వ నిర్లక్ష్యం, వేధింపులతో చిరు వ్యాపారులు నేడు రోడ్డెక్కాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. కార్పొరేట్లకు, బడా కంపెనీలకు కోట్ల రూపాయలు రుణమాఫీ చేస్తున్న ప్రభుత్వాలు చిరు వ్యాపారులకు మాత్రం రుణాలు అందించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం గుర్తింపు కార్డులు కూడా ఇవ్వకపోవడంతో ఏ పథకానికీ వారిని అర్హులుగా గుర్తించడం లేదన్నారు. మరోవైపు వివిధ ప్రభుత్వ శాఖలు జరిమానాల పేరుతో ప్రతి నెలా వందలాది రూపాయలు వసూలు చేస్తూ వీధి వ్యాపారులను (మిగతా 6లో)

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ఉద్యోగ అవకాశాలు
విలేకర్లు కావలెను
ప్రజాశక్తి దినపత్రికలో పని చేసేందుకు
కింది ప్రాంతాలకు విలేకరులు కావలెను.
విద్యార్హత: ఇంటర్, ఆ పైన..
విలేకరులు కావాల్సిన కేంద్రాలు:
ఎన్‌టిఆర్ జిల్లా
- విజయవాడ నగరంలో నాలుగు ఖాళీలు
- విజయవాడ రూరల్
- జి.కొండూరు
కృష్ణాజిల్లా
- పెనమలూరు - పామర్రు
- నాగాయలంక - గూడూరు
- కృత్తివెన్ను - నందివాడ
ప్రాథమిక అర్హతలు:
- తెలుగులో స్పష్టంగా రాయగల నైపుణ్యం
- జిల్లా, రాష్ట్ర రాజకీయాలపై ప్రాథమిక అవగాహన
- కంప్యూటర్ తెలుగు టైపింగ్
- ఏదైనా తెలుగు పత్రికలో ఒక సంవత్సరం అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత..
ఆసక్తి గల వారు తమ బయోడేటాను కింది నెంబర్లకు వాట్సాప్‌గానీ, vjadesk@gmail.com మెయిల్‌కుగానీ పంపగలరు
:: హాజరుకావాల్సిన చిరునామా ::
ప్రజాశక్తి కార్యాలయం
అరవింద హైస్కూల్ వద్ద, తాడేపల్లి
సంప్రదించాల్సిన నెంబర్లు
9490099206, 9490099530, 9490099218

ఫొటో జర్నలిస్టుపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఎపిడబ్ల్యుజెఎఫ్, ఎపిబిజెఎ ఆధ్వర్యాన కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి-విజయవాడ : అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగిన సిద్ధం సభ కవరేజీకి వెళ్లిన ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి చేసిన వైసిపి కార్యకర్తలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావుకు జర్నలిస్టులు వినతిపత్రం సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్), ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (ఎపిబిజెఎ) ఆధ్వర్యాన సోమవారం కలెక్టర్ డిల్లీరావును జర్నలిస్టులు కలిశారు. రాప్తాడులో ఫొటోగ్రాఫర్‌పై జరిగిన దాడి తీరును ఆయనకు వివరించారు. అనంతరం ఫొటో జర్నలిస్ట్‌పై దాడిని ఖండిస్తూ ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఉండే చట్టబద్ధమైన రక్షణ లాంటి పద్ధతిని విధి నిర్వహణలో ఉండే వర్కింగ్ జర్నలిస్టులకు కూడా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు షేక్ ఖాజావలి, నగర కార్యదర్శి ఎం.బి.నాథన్, ఎపిబిజెఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.వి.రంగారెడ్డి, జర్నలిస్టులు యు.ఉదయభాస్కర్, ఫొటో జర్నలిస్టులు జి.నారాయణ, లక్ష్మణ, ఫెడరేషన్ నగర నాయకులు వి.హెచ్.రాజు, పశ్చిమ సిటీ కార్యదర్శి వి.యు.ఫణికుమార్, నాయకులు బాష, కారె శ్రీనివాస్, ఎ.శ్రీనివాస్, రమేష్, హరిప్రసాద్‌రెడ్డి, వీర్లంకయ్య, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ వద్ద నిరసన

జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్ డిమాండ్ చేశారు. గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్ వద్ద విజయవాడ యూనిట్ ఆధ్వర్యాన నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ రాప్తాడు ఘటనపై నిందితులను తక్షణమే అరెస్టు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సీనియర్ నాయకులు ఎస్‌కె బాబు, అర్బన్ అధ్యక్షుడు చావా రవి, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కంచల జయరాజు, దాసరి నాగరాజు, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.రమణారెడ్డి, ఫొటో జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర నేతలు విజయ భాస్కర్, నారాయణ, సాంబశివరావు, ఏపీయూడబ్ల్యూజే, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దారం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ వద్ద నిరసన తెలుపుతున్న జర్నలిస్టులు

లారీలు పట్టివేత

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలం నుండి మైలవరం మండలానికి అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు లారీలను ఆదివారం అర్ధరాత్రి రెవెన్యూ శాఖ అధికారులు పట్టుకున్నారు. ఈ రెండు లారీలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గత వారం రోజులుగా మండలంలో మట్టి, గ్రావెల్ తవ్వకాలు, తరలింపు జరుగుతుంది.

మంచి ఫలితాలు సాధించాలి

ప్రజాశక్తి - తిరువూరు : విద్యార్థులకు జీవితంలో పదవ తరగతి అత్యంత కీలకమైనదని, ప్రతి ఒక్కరూ ఏకాగ్రతతో చదివి మంచి ఫలితాలు సాధించాలని మండలంలోని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.ఆదిలక్ష్మి తెలిపారు. సోమవారం పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు నిర్వహించిన వీడ్కోలు వేడుకలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి అందరిని అలరించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల తల్లి తండ్రుల కమిటీ అధ్యక్షుడు కె.కేరీరావు, ఉపాధ్యాయులు సాయిరాం, రాజేంద్ర ప్రసాద్, రాం ప్రదీప్, రామారావు, సుదర్శన్, సాంబశివ రావు, వెంకటేశ్వర్లు, రాము, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా సోమవారం రోడ్డు భద్రతపై వివాన్ గ్లోబల్ స్కూల్, సిటీ సెంట్రల్ స్కూల్, చేగు విద్యాలయం, నారాయణ స్కూల్స్, శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులకు రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహిం చారు. యంవిఐ యం.రవి కుమార్ రోడ్ భద్రతపై పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల యజమాన్యం సిబ్బంది, విద్యార్థులు, మోటర్ వెహికల్ కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ ఆలం, ఆర్‌టిఎ కానిస్టేబుల్ జి.విజయ భాస్కర్ పాల్గొన్నారు.

పరీక్ష రాస్తున్న విద్యార్థులు

జర్నలిస్టుల కొవ్వొత్తుల ప్రదర్శన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి చిట్టినగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్ కృష్ణపై వైసిపి గుండాల దాడికి నిరసనగా జరిగిన ఈ కార్యక్రమంలో ఎపిఎంపిఎ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్, రాష్ట్ర నాయకులు యేమినేని వెంకట రమణ, పసుపులేటి చైతన్య, నగర ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాసరావు, కోటా రాజా, జర్నలిస్టు మిత్రుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఏవివి శ్రీనివాసరావు, స్థానిక విలేకరులు సూరగాని వీరు తదితరులు పాల్గొన్న ఈ నిరసన ప్రదర్శన అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి చిట్టినగర్ మరుపిళ్ల చిట్టి విగ్రహం వరకూ సాగింది. తొలుత ఏపీఎంపీఏ నాయకులు అంబెద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ నిరసన ప్రదర్శనలో వివిధ పత్రికల్లో పనిచేస్తున్న పాత్రికేయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ప్రదర్శన జర్నలిస్టు నాయకులు

శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకోవాలి

ప్రజాశక్తి - తిరువూరు : ఎన్ని అవాంతరాలొచ్చినా తాము నమ్మిన సిద్ధాంతం కోసం శాస్త్రవేత్తలు కట్టుబడి ఉండేవారని, అలాంటి శాస్త్ర వేత్తలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఎదగాలని తిరువూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎం.నాగకుమారి అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఖగోళ శాస్త్రవేత్త నికోలాస్ కోపర్నికస్ జయంతి పాఠశాలలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె కోపర్నికస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జనవిజ్ఞాన వేదిక ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.గంగాధర్ కోపర్నికస్ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. జెవివి నాయకులు కె.పాపారావు మేజిక్ షో చేసి విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై.ప్రతాపరెడ్డి, ఎ.శారద, విజయభాను, జి.ఉషాలక్ష్మి, విద్యార్థినులు పాల్గొన్నారు.

నికోలాస్ చిత్రపటానికి నివాళు లర్పించిన ఉపాధ్యాయులు

విద్యార్థి నేతగా సుభాష్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీ వైసిపి యువనేత నల్ల మోతు సుభాష్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. వైసిపి జిల్లా విద్యార్థి విభాగం కార్యదర్శిగా నల్లమోతు సుభాష్ నియామకం అయ్యారు.

విలేకరులపై దాడి అప్రజాస్వామికం : ఉమా

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : విలేకరులపై దాడులు చేసే హీనస్థితికి జగన్ మోహన్‌రెడ్డి దిగజారిపోయారని, ఇది ప్రజాస్వామ్యం మీద జరిగిన దాడి అని టిడిపి నేత దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దుర్మార్గుడు, ఫ్యాక్షన్ మెంటాలిటీ ఉన్న వ్యక్తికి అధికారం ఇస్తే రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాలరాసి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారన్నారు. రాసే పెన్నుపై, చూపించే కెమెరాలపై దాడి చేస్తున్నారంటే ఒకప్పటి బీహార్ గురించి మాట్లడేవారని ఇప్పుడు ఏపీ గురించే చెప్పుకుంటున్నారని విమర్శించారు. వాలంటీర్లను వైసిపి కార్యకర్తలను అడ్డం పెట్టుకొని సిద్ధం సభలు పెట్టుకుని తొడలు కట్టుకుంటే ప్రజలు ఊరుకోరన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపి 160 అడుగుల లోతు గొయ్యిలో పాతి పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

మాట్లాడుతున్న దేవినేని ఉమామహేశ్వరరావు

మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో సోమవారం టివిఎస్ జూపిటర్ స్కూటీపై అక్రమంగా తరలిస్తున్న 310 బాటిల్లు అక్రమ మద్యం పట్టుకున్నట్లు, నలుగురు మహిళలపై కేసు నమోదు చేసినట్లు స్పెషల్ ఎయిర్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సిఐ తెలిపారు.

గ్రామ స్వరాజ్య భవనాల ప్రారంభం

ప్రజాశక్తి - గంపలగూడెం : ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శ్రీనివాస్ నాని పేర్కొన్నారు. సోమవారం మండలంలోని గంపలగూడెం, దుందిరాలపాడు, కొనిజర్ల, మేడూరు ,అనుములంక, తదితర గ్రామాల్లో గ్రామ స్వరాజ్య భవనాలను ప్రారంభించారు. ఊటుకూరు, కొన్నిచెర్లలో నూతనంగా ఏర్పాటు చేసిన దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం పెనుగొల్ల సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటైన పెట్రోల్ బంకు ఆవిష్కరించారు.

జగన్ మాటల్లో స్పష్టత లేదు : టిడిపి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రాప్తాడులో జరిగిన సిద్ధం సభలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగాన్ని చూస్తే పూర్తిగా అవాకులు, చవాకులే తప్ప ఎక్కడా నిబద్ధత, స్పష్టత, ప్రజలకు చెప్పేదాంట్లో నిజం, సత్యం అనే మాటలకు తావులేకుండా పోయిందని ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం రఘురాం అన్నారు. పట్టణంలోని రఘురాం నివాసంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రఘురాం మాట్లాడుతూ ఎన్టీ రామారావు దగ్గర నుంచి చంద్రబాబు వరకు సంక్షేమానికి మూలం టిడిపి అన్నారు. పోలవరానికి ఎక్కడికి తీసుకెళ్లారని, ఎప్పటికి పూర్తవుందో తెలియని పరిస్థితి అని ఎద్దేవా చేశారు. 5 ఏళ్ల పరిపాలన కాలంలో ప్రజలందరూ పడిన ఇబ్బందులు గుర్తుతెచ్చుకుంటున్నారన్నారు.

జగ్గయ్యపేట డిపోలో సమస్యలు పరిష్కరించాలని నిరసన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: జగ్గయ్యపేట డిపో ఉద్యోగ కార్మికులు యూనియన్ డిపో కమిటీ ఆధ్వర్యంలో సోమవారం డిపో గేటు వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. నాలుగు నెలలగా డిపోలో ఉన్న పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని, డ్రైవర్ల మీద పోలీస్ కేసులు పెడుతూ ఉద్యోగులను బ్లాక్ మెయిల్ చేస్తున్న చార్ట్ బుకింగ్ ని వెంటనే తొలగించాలని, రద్దు చేసిన సర్వీసులను తిప్పాలని, విజయవాడ రూట్‌లోని పల్లెవెలుగు సర్వీసుల టైమింగ్స్ వెంటనే మార్చాలని కోరారు. వెహికల్ కండిషన్ మెరుగుపరచాలని, ఉద్యోగులపై సూపర్వైజర్ల వేధింపులు మానుకోవాలని తదితర డిమాండ్స్ వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పసుపులేటి శ్రీనివాసరావు, డిపో అధ్యక్షులు కళ్యాణం కృష్ణారావు, రీజనల్ నాయకులు ఎస్.కె ఇమామ్ , డిపో కార్యదర్శి ఎ ఆనంద్, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న కార్మికులు, ఉద్యోగులు

దాసాంజనేయ విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ట

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కాకరపర్తి భావనారాయణ కళాశాల ప్రాంగణంలో కొలువై ఉన్న దాసాంజనేయస్వామి వారి దేవస్థానంలో స్వామి వారి విగ్రహ పునఃప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక వైధిక కార్యక్రమాలను పూర్ణాహుతితో సోమవారం ముగించారు. సుమారు 50 అడుగులకు పైగా ఉన్న ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించారు. కార్యక్రమాన్ని కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు తొమ్మండ్రు శేషయ్య, తూనికుంట్ల శ్రీనివాసు, సహాయ కార్యదర్శి జీవీ రామారావులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కేపీవీవీ హిందూహైస్కూల్స్ కమిటీ ప్రధాన కార్యదర్శి గోపిశెట్టి మల్లయ్య, కోశాధికారి బాబా విజయకుమార్, పొట్టిశ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాల కార్యదర్శి పీ లక్ష్మణస్వామి, కోశాధికారి కొత్తమాసు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రణాళికతో చదివితే ఉన్నత భవిష్యత్తు

• మాజీ ఎంఎల్‌సి బొడ్డు నాగేశ్వరరావు

బహుమతులు అందిస్తున్న బొడ్డు నాగేశ్వరరావు

ప్రజాశక్తి-ఉంగుటూరు : విద్యార్థినీ విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా శాస్త్రీయ దృక్పథంతో చదువుకోవడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి అవకాశం ఉంటుందని కృష్ణ గుంటూరు జిల్లాల మాజీ శాసన మండలి సభ్యులు బొడ్డు నాగేశ్వరరావు అన్నారు. సోమవారం తేలప్రోలు జిల్లా పరిషత్ పాఠశాలలో పెట్ల పార్వతి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెట్ల సత్యనారాయణమూర్తి లక్ష్మీనరసమ్మ 17వ వర్ధంతి సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివి ఆదిలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాగేశ్వరరావు మాట్లాడారు. గ్రామంలో పాఠశాలల విద్యార్థులతో పాటు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల, సీతారాం పురం పాఠశాలలో అన్ని తరగతుల లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు గత 17 సంవత్సరాలు గా నగదు బహుమతి అందిస్తూ చదువుకు ప్రోత్సాహం అందిస్తున్న పెట్ల సత్యనారాయణమూర్తి లక్ష్మీనరసమ్మల కుమారుడు కామేశ్వరరావు కృషి అభినందనీయం అన్నారు. కామేశ్వం॑రావు లాంటి వారి ప్రోత్సాహం అందుకోవాలంటే విద్యార్థులకు చదువులో పోటీతత్వం అలవర్చుకోవాలని తద్వారా మరిన్ని ప్రోత్సాహక బహుమతులు అందుకోవచ్చని, జీవితంలో ఉన్నతంగా ఎదగడానికి దోహదపడుతుందని అన్నారు. విజయవాడ శాతవాహన కళాశాల మాజీ ప్రిన్సిపాల్ ఉయ్యూరు సాంబిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో పాఠశాలల అభివృద్ధికి ఆద్యుడు కామేశ్వరరావు అని అన్నారు. జిల్లా పరిషత్ హైస్కూలు లో గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం, పిల్లలకు సైకిల్ స్టాండ్ నిర్మాణం చేయడం, నూతనంగా నిర్మించిన భవనానికి ఆనాటి పూర్వ విద్యార్థుల నుండి కోటి రూపాయలు నిధులు సేకరణలో కామేశ్వరరావు చేసిన కృషి పట్టుదల చదువు పట్ల ఆయనకు ఉన్న శ్రద్ధ గ్రామం పట్ల మక్కువ ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసే విధంగా ఉన్నాయని తెలిపారు. ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎ మదన మోహనరావు, గ్రామ సర్పంచ్ లాం దిబోరా, మండల విద్యాశాఖాధికారి జె సాంబశివరావు, ఎం భాను సుందర్ కుమార్, బీమవరపు సుబ్బారెడ్డి, దొంతి రెడ్డి శ్రీనివాసరెడ్డి,వింతా ముత్తారెడ్డి విద్యార్థులకు పలు రకాల సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులకు నగదు బహుమతి అందించారు.

బందో బస్తుపై పోలీసులకు సూచనలి స్తున్న ఉయ్యూరు సీఐ హబీబ్ బాషా

వీరమ్మ తిరునాళ్లకు పటిష్ట బందోబస్తు

ప్రజాశక్తి-ఉయ్యూరు : వీరమ్మ తిరునాళ్లకు ఇరువురు డీఎస్పీలు, నలుగురు సీఐలు, 3వందల మందివరకు పోలీసులు, హెూంగార్డులతో పటిష్ట బందో బస్తు నిర్వహిస్తున్నట్లు ఉయ్యూరు సీఐ ఎండి హబీబ్ భాషా తెలిపారు. బందోబస్తుకు వివిధ స్టేషన్లనుంచి వచ్చిన పోలీసుసిబ్బంది, హెూంగార్డులకు వీరమ్మ ఆలయ ప్రాంగణంలో సోమవారం పలు సూచనలు చేశా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తిరునాళ్లలో ఏవిధమైన అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పట్టిష్టంగా బందోబస్తు నిర్వహించాలన్నారు. ట్రాఫిక్, రద్దీ సమయంలోఆలయం వద్ద తోపులాట తదితర సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు.

బందర్ డిఎస్‌పిగా అబ్దుల్ శుభాన్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : బందరు డిఎస్పీగా ఎండి అబ్దుల్ శుభాన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరు ట్రాఫిక్ డిఎస్పీగా పనిచేస్తున్న ఆయన్ని బందరు డిఎస్పీగా బదిలీ చేస్తూ రాష్ట్ర డిజిపి ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా సుభాన్ బందర్ డిఎస్పీగా బాధ్య తలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి.రాజా బాబు ను, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి నీ మర్యాదపూర్వకంగా కలిశారు.

బుక్‌కీపర్ వేధిస్తోందని డ్వాక్రా మహిళలు ధర్నా

ప్రజాశక్తి-అవనిగడ్డ : బుక్ కీపర్ రత్న వేధిస్తుందని ఎనిమిదో వార్డుకు చెందిన షాలేం డ్వాక్రా గ్రూప్ సభ్యులు తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సోమవారం షాలేం గ్రూపుకు చెందిన మహిళలు తాసిల్దార్ కార్యాలయానికి చేరుకొని తమ బుక్కు పేపర్ రత్నకుమారి లోన్లు మంజూరు కావాలనే తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. అవనిగడ్డ స్టేట్ బ్యాంకులో తమంత గత కొన్ని నీళ్ల గా లోన్లు పొందుతూ క్రమ పద్ధతిలో అప్పులు చెల్లిస్తున్నామన్నారు. ప్రస్తుతం తమ గ్రూప్ కి రూము 3 లక్షల రూపాయలు మాత్రమే అప్పు ఉందని కొత్త అప్పు కోసం బ్యాంకు వారిని సంప్రదిస్తే తమ గ్రూప్ కి లోన్ మంజూరు చేయడానికి అంగీకారం తెలిపిన తరువాత బుక్కు పేపర్ రత్నకుమారి వచ్చి తమకు లోని ఇవ్వకుండా అడ్డుపడిందన్నారు. లంచం ఇస్తేనే కానీ తమకు లోను మంజూరు కానివ్వనని కరాకండిగా చెప్పిందని గ్రూప్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ మండలి కేసవికి వినతి పత్రం అందజేశారు ధర్నా చేస్తున్న డ్వాక్రా మహిళలకు టిడిపి నాయకులు కూడా సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా గ్రూప్ సభ్యులు కొల్లూరి శాలిని, టిడిపి నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, కర్ర సుధాకర్, మాచవరపు ఆదినారాయణ, బచ్చు రఘునాథ్, మేడికొండ విజయ్ పాల్గొన్నారు.



ఫిర్యాదు చేస్తోన్న డ్వాక్రా మహిళలు

ఓటును సద్వినియోగం చేసుకోవాలి : బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ : ధర్మాన్ని కాపాడే ఓటును ప్రతి ఒక్కరూ సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ పిలుపునిచ్చారు సోమవారం టిడిపి కార్యాలయంలో నిర్వహించిన మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్ కార్యక్రమంలో బుద్ధ ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతనంగా ఓటు హక్కు వచ్చిన యువతీ యువకులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం గల దేశం భారతదేశం మాత్రమేనని అటువంటి దేశంలో మీరు వేసే ఓటు ప్రజాస్వామ్యానికి చేటు కాకూడదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకట్రావు పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, తెలుగు మహిళ అధ్యక్షురాలు తలసీల స్వర్ణలత, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి దివ్య యుగంధరి, తెలుగు యువత కార్య నిర్వహణ కార్యదర్శి రావి రత్నగిరి పాల్గొన్నారు.

మట్టి ఖర్చులకు నగదు అందజేత

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం కొత్తమాజేరు గ్రామం లోని "మాజేరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో సభ్యత్వం కలిగి ఇటీవల మరణించిన మాజేరు పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు యార్లగడ్డ రామలింగయ్య (85) మట్టిఖర్చుల నిమిత్తం మాజేరు పిఎసిఎస్ తరుపున 10,000 రూపాయలను ఆయన కుమారులకు మాజేరు పిఎసిఎస్ చైర్ పర్సన్ అరజా శివశంకర్ అందజేశారు. ఈ కార్య క్రమంలో పిఎసిఎస్ సి.ఇ.ఒ ఎస్ ఎస్ చక్రపాణి, పర్సన్స్ మోతుకూరి నాగమల్లేశ్వ రరావు, పల్లి కోటేశ్వరరావు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

'స్పందన'కు 118 అర్జీలు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : స్పందన అర్జీలకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జడ్పీ సీఈవో వి జ్యోతిబసు, డిపిఓ నాగేశ్వర్ నాయక్, మచిలీపట్నం ఆర్డిఓ ఎం వాణిలతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి మొత్తం 118 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ స్పందన అర్జీలు పరిష్కారం పై ప్రత్యేక దష్టి సారించి త్వరిత గతిన పరిష్కరించి అర్జిదారులకు న్యాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.ఓ పార్వతి, ఐ సి డిఎస్ పి డి సువర్ణ, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, డీఈవో తహేరా సుల్తానా, మత్స్యశాఖ జేడీ చంద్రశేఖర్, పంచాయతీరాజ్ ఎస్ ఈ విజయ్ కుమారి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ వెంకటరమణ, డిఎంహెచ్ ఓ డాక్టర్ గీతా బాయి, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ సతీష్, విద్యుత్ శాఖ ఈఈ భాస్కరరావు పాల్గొన్నారు

సమస్యలు తెలుసుకుంటున్న ఎస్‌పి

సమస్యల పరిష్కారమే స్పందన లక్ష్యం : జిల్లా ఎస్పీ

ప్రజల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కారం చేయాలనే దక్పథంతో స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నా మని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి తెలిపారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన లో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి ప్రజలనుండి అర్జీలు స్వీకరించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కునే సమస్యకు పరిష్కారం , చట్ట పరంగా న్యాయం అందించడానికి కష్ణాజిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందన్నారు. ప్రతి సమస్యను ఒక ప్రత్యేక కోణంలో నిశితంగా గమనించి సమస్య పరిష్కారానికి తగిన సమయంలో చట్టపరమైన చర్యలు తీసుకొని వారికి పోలీస్ వారిపై నమ్మకాన్ని పెంపొందిస్తామన్నారు.వచ్చిన అర్జీలపై ఫోన్ ద్వారా సంబంధిత పోలీసు అధికారులకు ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. మొత్తం 40 ఫిర్యాదులు అందాయని ఎస్పీ కార్యాలయం తెలిపింది.

చెరకు ట్రక్కు బోల్తా

తృటిలో తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-ఉయ్యూరు : విజయవాడ-మచిలీ పట్నం జాతీయ రహదారిపై పెద ఓగిరాల సమీపాన చెరకు లోడుతో వెళుతున్న ట్రాక్టరు ట్రక్కు బోల్తాపడగా తటిలో ప్రమాదం తప్పింది. కంకిపాడు వైపు నుంచి సోమవారం ఉయ్యూరు కేసీపీ చక్కెర కర్మాగారానికి చెరుకు లోడుతో వస్తున్న ట్రాక్టరు ట్రక్కు టైరు ఊడి పక్కకు ఒరిగి చెరుకు రోడ్డుపై అడ్డంగా పడింది. ఆసమయంలో రద్దీ లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

రేషన్‌బియ్యం పట్టివేత

ప్రజాశక్తి- కోడూరు : అక్రమ రేషన్ బియ్యం పై కోడూరు ఎస్సై శిరీష ఆధ్వర్యంలో వి.కొత్తపాలెం గ్రామంలో సోమవారం మెరుపు దాడులు నిర్వహించారు. గ్రామానికి చెందిన కోసూరు రాజారావు అనే వ్యక్తి నివాసం వద్ద అక్రమంగా ఉన్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఈ దాడుల్లో 7 క్వింటాల 40 కేజీల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనపరచుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శిరీష తెలిపారు. ఈ దాడుల్లో, ఏఎస్ఐ ఆంజనేయులు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సామూహిక రాయబారాన్ని జయప్రదం చేయాలి : శీలం

ప్రజాశక్తి-చల్లపల్లి : ధాన్యం బకాయిల కోసం చేపట్టిన సామూహిక రాయబార కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా కౌలు రైతు సంఘం ఉపాధ్యక్షులు శీలం నారాయణరావు రైతులకు పిలుపునిచ్చారు. సోమవారం మొవ్వలో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయం దినదిన గండంగా మారిం దని, పంట విత్తనం నాటిన నుండి పంట చేతికి వచ్చేవరకు రైతులు అనేక ఆటుపోట్లు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు అవసరమైన ఎరువులు పురుగు మందులు అందుబాటులో లేవని, డీజిల్ పెట్రోల్ ధరలు పెరగడంతో ట్రాక్టర్ కిరాయి కోత యంత్రాలు రేట్లు , స్ప్రేయర్ల ఖర్చు పెరిగిందని అన్నారు. రైతు భరోసా కేంద్రం ద్వారా అమ్మిన ధాన్యానికి జనవరి 13 తర్వాత నేటికీ రైతుల ఎకౌంట్లో డబ్బులు జమ కాలేదని విచార వ్యక్తం చేశారు. దీంతో రైతులు కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ధాన్యం బకాయిల కోసం ఈనెల 22వ తేదీన విజయవాడ సివిల్ సప్లై కార్యాలయం వద్ద జరిగే సామూహిక రాయబారా కార్యక్రమానికి కి రైతులు కౌలు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని నారాయణ రావు కోరారు

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-గన్నవరం : టీడీపీ విధానాలు నచ్చి అనేక మంది ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు.. తెలుగు దేశం పార్టీలో చేరుతున్నారని గన్నవరం నియోజకవర్గ ఇంఛార్జి యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గన్నవరంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం టీడీపీ రూరల్ మండల అధ్యక్షులు గొడ్డలి చిన్న రామారావు సమక్షంలో అంబపురం, నైనవరం గ్రామాలకు చెందిన వైసీపీ ముఖ్యనాయకులు, 15 కుటుంబాలు వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరారు. అంబాపురం గ్రామ నాయకులు (సర్పంచ్) గండికోట సీతయ్య గారు (వార్డు మెంబర్) తదితరులు టిడిపిలో చేరారు. రూరల్ మండల ప్రధాన కార్యదర్శి కోనేరు సందీప్, కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు (క్లస్టర్) ఇంచార్జ్ గుజ్జర్లపూడి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఒకు వినతిపత్రం అందజేస్తున్న ఇందిరానగర్ వాసులు

నిబంధనలకు విరుద్ధంగా ఉన్న షట్టర్లను తొలగించాలి

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండల కేంద్రంలో మండల పరిషత్తు కార్యాలయం పక్కన ఇందిరానగర్‌కు వెళ్ళు ప్రధాన రహదారిలో నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణం చేస్తున్న నాగు బండి లక్ష్మీదేవి, రమేష్ ఏర్పాటు చేసిన 11 షట్టర్లను తొలగించాలని ఇందిరానగర్ మాజీ వార్డు మెంబర్ లక్కీపోగు వెంకటరావు అన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఇందిరానగర్ సమస్యను రిజిస్టర్ పోస్టు ద్వారా ఉన్నతాధికారులకు సమస్యను తెలిపారు. అనంతరం ఎంపిడిఒకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణం జరుగుతుందని అధికారులకు తెలియజేసినా అధికారులు పట్టించుకోలేదని, అధికారుల జోక్యంతోనే డొమెస్టిక్ అనుమతి పొంది కమర్షియల్‌గా భవనం నిర్మిస్తూ 11 షట్టర్లు ఏర్పాటు చేశారని అన్నారు. భవనం స్లాబులు వీధుల్లోకి వచ్చాయని రూఫ్ నుండి వర్షపు నీరు వీధుల్లోకి వస్తుందని ఆరోపించారు. పంచాయతీ షరతు 14 ప్రకారం హద్దు నుండి 1.25 మీటర్లు స్థలం వదిలి భవన నిర్మాణం చేయాల్సి ఉండగా నిబంధనలకు విరుద్ధంగా స్లాబులు బయటకు వచ్చేలా నిర్మించారని తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి భవన నిర్మాణదారులపై తగు చర్యలు తీసుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన 11 షట్టర్లను తొలగించాలని, లేనిపక్షంలో మండల పరిషత్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. వినతిపత్రం ఇచ్చినవారిలో మాజీ వార్డు సభ్యులు దుంగ గంగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల గ్రామ పరిధిలో ఓసి క్లబ్ సమీపంలో ప్రధాన రహదారిపై సోమవారం ఉదయం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, మరో వ్యక్తికి గాయాలయ్యాయి. స్థానిక

మృతదేహాన్ని చూస్తున్న ఎంఎల్‌సి

ఎస్‌ఐ సుబ్రహ్మణ్యం అందించిన సమాచారం మేరకు కంచికచర్ల మండలం గని ఆత్కూరు గ్రామానికి చెందిన షేక్ జాని (64) సోమవారం ఉదయం స్కూటీపై కంచికచర్ల వైపు వస్తుండగా, స్థానిక ఓసి క్లబ్ సమీపంలోకి రాగానే కంచికచర్ల నుండి పరిటాల వైపు వెళ్తూ ఎదురుగా వస్తున్న స్కూటీని ఢీ కొట్టింది. ఈ సంఘటనలో స్కూటీపై ప్రయాణిస్తున్న జానీ అక్కడికక్కడే మృతిచెందాడు. బైక్‌పై ప్రయాణిస్తున్న మరో వ్యక్తికి గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం నందిగామ మార్చురీకి తరలించారు. గాయపడ్డ వ్యక్తిని చికిత్స నిమిత్తం నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ నందిగామ మార్చురీలో ఉన్న మత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

దేవరాజ్‌కు సత్కారం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసమే పాటుపడే వ్యక్తి దళిత క్రిస్టియన్ నాయకుడు కామా దేవరాజు అని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న కొనియాడారు. సోమవారం దేవరాజ్‌కు సెంట్రల్ క్రిస్టియన్ యూనివర్సిటీ అకాడమీ, యూరో ఎఫిషియన్ యూనివర్సిటీ అకాడమీ వారిచే డబుల్ డాక్టరేట్ అందుకున్న సందర్భంగా పశ్చిమ నియోజకవర్గం బుద్ద వెంకన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో 52 వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు, తెలుగుదేశం నాయకులు సాదరబోయిన ఏడుకొండలు, తుపాకుల వెంకటేశ్వరరావు, సోమి వెంకటేశ్వర్లు, దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై నిరసన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫల మైందని సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఏ.వెంకటేశ్వరరావు అన్నారు. పటమట ఎంఆర్‌ఒ కార్యాలయం వద్ద సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసిందన్నారు. బిల్డింగ్ వర్కర్స్ తూర్పు నగర కార్యదర్శి బెనర్జీ మాట్లాడుతూ ఇసుక, బిల్డింగ్ మెటీరియల్ ధరలు విపరీతంగా పెంచారని అన్నారు. వైసిపి ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాల, వల్ల అసంగటిత నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ

ఆందోళనలో పాల్గొన్న కార్మికులు

కార్యక్రమంలో తూర్పు సిటీ అధ్యక్షులు వి.బి.రాజు, నగర నాయకులు టి.చంద్ర శేఖరరావు, ఎం.మల్లేశ్వరరావు, బి.దుర్గారావు, పి.రవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎం.ఆర్.ఓకు వినతిపత్రాన్ని అందజేశారు.

నివాసస్థలం ఆక్రమణకు యత్నం

బాధితుడి ఆందోళన

ప్రజాశక్తి - భవానీపురం : భవానీపురంలో ఉన్న అత్యంత విలువైన తన స్థలాన్ని కొందరు అక్రమంగా ఆక్రమించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని స్థల యజమాని చలమల శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఘటనా ప్రాంతంలో శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ తన స్థలంలో కొందరు అక్రమంగా భూమిపూజ చేస్తున్నారన్న విషయం తెలుసుకుని తను వచ్చినట్లు తెలిపారు. 1981లో తన తల్లిదండ్రులు చలమల చెన్నకేశవరావు, చలమల ఆదిలక్ష్మి 70 గజాలు చొప్పున రెండు స్థలాలను హాజీ అబ్దుల్ రెహమాన్ కుమారుడు కరీముల్లా వద్ద కొనుగోలు చేశారన్నారు. 2003లో రోడ్డు పక్కన ఉన్న తమ ఇళ్ళను తొలగించారని, అయితే 2004లో ఆ స్థలం తమదేనని కోర్టులో కేసు వేశామని, దీనిపై కోర్టు విచారణ అనంతరం 2010లో కోర్టు ద్వారా తమకు ఆ రెండు స్థలాలు రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయని వివరించారు.



మీడియాకు స్థల ఇసిని చూపుతున్న బాధితుడు శ్రీనివాసరావు

న్యూ జోజినగర్ వద్ద నుంచి ఉన్న చర్చి నుంచి భవానీపురం బైపాస్ రోడ్డు వెంట ఉన్న ఈ స్థలం తమదని 76-14-12/ 1గా ఒక్కోటి 70 గజాలు చొప్పున రెండు స్థలాలు తమకు చెందినవని ఆయన వివరించారు. తమకు సంబంధించిన ఈ స్థలం 38 /1 సర్వే నెంబర్‌లో ఉందని, ఆక్రమణదారులు 37 సర్వేనెంబర్ పేరు చెబుతూ తమ స్థలాన్ని ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఈ విషయాన్ని వెంటనే 100కి ఫోన్ చేశామని, భవానీపురం సిఐ దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. తామే తమ స్థలానికి చెందిన ఈసీని తాజాగా తీయించగా ఈసీల్లో తమ తల్లిదండ్రులైన చలమల చెన్నకేశవరావు, చలమల ఆదిలక్ష్మి పేర్లే ఉన్నాయని చెప్పారు. ఆక్రమించుకోవాలని చూస్తున్న వారిపై చర్యలుతీసుకోవాలని బాధితుడు శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

ఎంఎల్‌సిని కలిసిన కార్యదర్శులు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్‌ను నందిగామ, చందర్లపాడు గ్రేడ్ -5 పంచాయతీ కార్యదర్శులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 11 విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, సీఎం జగన్‌కు ధన్యవాదాలు తెలుపుతూ ఎమ్మెల్సీని సత్కరించారు. అనంతరం జీవో ఎంఎస్ నెం.11 అమలుపై కలెక్టర్ దష్టికి తీసుకువెళ్లి.. జీవో సక్రమంగా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ని గ్రేడ్ -5 పంచాయతీ కార్యదర్శులు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామ సచివాలయ

వ్యవస్థను రూపొందించి.. లక్షలాది ఉద్యోగాలను సృష్టించి యువతకు ఉపాధి కల్పించారని గుర్తు చేశారు. ప్రతి గ్రామ పంచాయతీకి ప్రత్యేకంగా ఒక కార్యదర్శిని కేటాయించడం ద్వారా పంచాయతీల కార్యకలాపాల నిర్వహణలో వేగం పెరిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మకు బంగారు గిన్నె విరాళం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవాలయానికి రావులపాలెంకు చెందిన లూమీరైజ్ ప్రై లిమిటెడ్ సంస్థ వారు సోమవారం శ్రీ అమ్మవారికి కానుకగా 113 గ్రాములు బరువు గల బంగారు మట్టు గిన్నె - 1, 6 గ్రాములు బరువు గల నవరత్నాలు కలిగిన రాళ్ళ నత్తు-1 ను ఆలయ కార్యనిర్వాహనాధికారి కెఎస్ రామరావుని కలిసి దేవస్థానానికి విరాళంగా అందజేశారు. ఆలయ అధికారులు దాత కుటుంబానికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించగా, వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ కార్యనిర్వాహనాధికారి శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

రంగుల మహోత్సవానికి నీరాజనం

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలు లక్ష్మీ తిరుపతమ్మ తల్లి అమ్మవారు రంగుల మహోత్సవానికి వెళ్లి ఆదివారం తిరుగు ప్రయాణమై సోమవారం వత్సవాయి మండలం భీమవరం గ్రామం చేరుకుంది. యాత్రికులు దర్శించుకున్న అనంతరం నిరాజనం పలికారు. సాయంత్రానికి పెనుగంచిప్రోలు మండలం, లింగగూడెం గ్రామం చేరింది. చిట్యాల గ్రామానికి చెందిన మారెళ్ళ పుల్లారెడ్డి అండ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ప్రారంభ దశ నుండి చివరి దశ వరకు పూర్తిస్థాయిలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఎయిడ్స్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి - నందిగామ : జాతీయ ఎయిడ్స్ నియంత్రణ మండలి, రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ నివారణ విభాగం ఆధ్వర్యంలో సోమవారం నందిగామ గాంధీ సెంటర్లో ఎయిడ్స్‌పై కళాభారతి సంస్థ కళాకారులు అవగాహన కల్పించారు. హెచ్‌ఐవి ఎయిడ్స్ నివారణ నిర్మూలనకు తీసుకోవలసిన జాగ్రత్తలు, హెచ్‌ఐవి ఎలా వస్తుందో, ఎలా రాదు అనే విషయాలపై అవగాహన కల్పించారు. వ్యాధి నిర్ధారణ అయితే సిడి ఫోర్ కౌంట్‌తో సంబంధం లేకుండా ఏఆర్టి మందులు వాడాలని కోరారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ చైతన్య ఏసీ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఇటీవల విడుదలైన జెఇఇ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో అత్యధిక శాతం మార్కులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి, సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే మంచి ఫలితాలు సాధించొచ్చని చెప్పారు. జెఇఇ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో అత్యధిక శాతం మార్కులు సాధించిన విద్యార్థులు వీసం శివలక్ష్మి (99.75), సిహెచ్ మనోజ్ఞ (98.49), ఎం.దుర్గాసాయి కార్తీక్ (98.48), ఎన్.హర్షవర్ధన్ బాలు (98.01)లను ప్రత్యేకంగా అభినందించారు. చైతన్య కళాశాల ప్రిన్సిపల్ రమేష్, డైరెక్టర్ కార్తీక్ అకాడమిక్ డైరెక్టర్ ప్రత్యూష, స్థానిక ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

'సిద్ధం' విజయవంతంపై హర్షం

ప్రజాశక్తి - భవానీపురం : అనంతపురం జిల్లా రాప్తాడులో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సారథ్యంలో ముఖ్య అతిథిగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్న సిద్ధం బహిరంగ సభ కనీవినీ ఎరగని రీతిలో రాయల సీమలో సముద్రం లేకపోయినా జన సముద్రంతో జయప్రద చేసినందుకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డికి వైసిపి రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సిద్ధం బహిరంగ సభ గురించి పెద్దిరెడ్డి మీద పెట్టిన బాధ్యతను రెట్టింపు ఉత్సాహంతో పెద్దిరెడ్డి నెరవేర్చారని ఆకుల శ్రీనివాస్ కొనియాడారు. ప్రతిపక్ష పార్టీలకు మైండ్ బ్లాక్ అయ్యేలా స్థానిక ఎమ్మెల్యేలను, నాయకులను సమన్వయం చేసి రాయల సీమ చరిత్రలో ఎప్పుడు జరగని విధంగా ఏర్పాటు చేయడంతో ఉత్సాహంగా సిద్ధం బహిరంగ సభ జరిగిందని పేర్కొన్నారు.

భాను కుటుంబానికి సాయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇటీవల మృతిచెందిన బావిశెట్టి భాను కుటుంబానికి మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న సోమవారం రూ.4 లక్షలు భాను కుమారుల ఇంజినీరింగ్ తృతీయ సంవత్సరం ఫీజు కోసం అందజేశారు. ఈ సందర్భంగా బుద్దా మాట్లాడుతూ ముఖ్య అనుచరుడు, 30 ఏళ్లగా వెన్నంటే ఉన్న భాను మృతికి చింతిస్తున్నానన్నారు.

వాలంటీర్లకు పురస్కారాలు

ప్రజాశక్తి - నందిగామ : జుజ్జూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన మండల స్థాయి వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా ఉత్తమ సేవలందించి అవార్డులకు ఎంపికైన వాలంటీర్లకు 'సేవారత్న' - 'సేవా మిత్ర' పురస్కారాలను నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్‌రావు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ జగనన్న సంక్షేమ క్యాలెండర్‌ను అనుసరించి ఎప్పుడు, ఏ పథకం అమలవుతుందో ప్రజల దగ్గరకు వెళ్లి వివరించి... వారి చేత దరఖాస్తు చేయించే సేవా సైనికులు వాలంటీర్లేనని.. ఏపీలోని వాలంటీర్ల వ్యవస్థకు దేశవ్యాప్తంగా ప్రశంసలందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

యువకవికి సత్కారం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మహతీ సాహితీ కవి సంగమం-కరీంనగర్ వారి ఆధ్వర్యంలో హైదరా బాద్‌లోని రవీంద్రభారతిలో ఈ నెల 18న జరిగిన మాతృభాషా దినోత్సవ కవి సమ్మేళనంలో భాగంగా మండలం లోని గండ్రాయి గమానికి చెందిన యువ కవి లింగనబోయిన హనుమంతరావు రచించిన మాతృభాషకు మనుగడెలా? అనే కవితకు ప్రముఖుల చేతుల మీదుగా హనుమంతరావుకు జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేసి, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహతీ సాహితీ కవి సంగమం అధ్యక్షులు డాక్టర్ అడిగొప్పుల సదయ్య, తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా.మామిడి హరికృష్ణ, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు డా.నందిని సిదారెడ్డి, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి కార్యదర్శి డా.ఏనుగుల నరసింహా రెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న దృశ్యం

పాఠశాల సందర్శన

ప్రజాశక్తి-గన్నవరం : స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను జిల్లా ఉపవిద్యాశాఖాధికారి అల్లూరి రవిప్రకాష్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు పదవతరగతి ఉత్తీర్ణతాశాతం గురించి, విద్యార్థుల చదువు తీరుతెన్నులగురించి సమగ్రంగా ఆరాతీశారు. తదుపరి హైస్కూల్ ప్లస్ పిజీటీలతో ముఖాముఖి నిర్వహించి విద్యార్థినుల ఉత్తీర్ణతాశాతం గురించి తగు సూచనలు చేయటమే కాక 43 మంది విద్యార్థినులు ఉండటం పట్ల ఆశ్చర్యం, ఆనందం వెలిబుచ్చారు. పిజీటీల కృషికి అభినందనలు తెలిపారు. స్కూల్ కాంప్లెక్స్ సందర్భంగా జరుగుతున్న విధివిధానాల పట్ల సంతృప్తి వ్యక్తపరిచారు. స్థానిక పాఠశాలకు సంబంధించి కబడ్డీ పోటీలలో జిల్లాస్థాయికి ఎంపిక అయ్యి కృష్ణాజిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న 8వ తరగతి విద్యార్థి జి.నాగబాలాజీనీ, తర్ఫీదునిచ్చి ప్రోత్సహించిన వ్యాయామోపాధ్యాయులు ధనాల నాగరాజును అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని నిమ్మగడ్డ రవీంద్రభవాని పాల్గొన్నారు.

'జూపూడి' క్షమాపణ చెప్పాలి

ప్రజాశక్తి- మచిలీపట్నంరూరల్ : వైసిపి ప్రభుత్వ సలహాదారు జూపూడి ప్రభాకర్ ఎస్సీ విద్యార్థుల చదువుల విషయంలో అంబేద్కర్ పేరును అవమా నించడం పట్ల కృష్ణాజిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో మచిలీపట్నం లోని స్థానిక లక్ష్మీ టాకీస్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జూపూడి ప్రభాకరరావు దళిత విద్యార్థులు చదువుకునేందుకు కావాల్సింది డబ్బే అంబేద్కర్ కన్నా మాకు (దళితులకి)డబ్బు ముఖ్యమని వ్యాఖ్యానించడం, కేవలం పథకాల రూపంలో డబ్బులు ఎక్కువ ఇస్తే అంబేద్కర్ పేరు తొలగించిన మాకు ఏమీ అభ్యంతరం లేదని రాష్ట్రంలోని దళితులు అందరి పక్షాన వకల్త పుచ్చుకొని వ్యాఖ్యానించడం చాలా సిగ్గుచేటు అని అన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ తరపున జూపూడి భజన చేసి పదవులు తెచ్చుకుని దళితులను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం పరిపాటి అయ్యిందని, జూపూడి తను చేసిన వ్యాఖ్యలకు దళితులకి బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ఇంచార్జ్ కోట డానియేలు,ఎమ్మార్పీఎస్ కృష్ణాజిల్లా అధ్యక్షులు కొక్కిలిగడ్డ సువర్ణరాజు, జిల్లా ఉపాధ్యక్షులు శీలం శర్మ,జిల్లా అధికార ప్రతినిధి కలపాల వికాస్, ఎంఎస్ పి నాయకులు సిద్దెల జయరాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొక్కిలిగడ్డ నవీన్ పాల్గొన్నారు.

ముడుపులిస్తేనే పనులు చేస్తారా...? : టిడిపి

మాట్లాడుతున్న టిడిపి కార్పొరేటర్లు

ప్రజాశక్తి కలెక్టరేట్ (కృష్ణా) : బందరులో డబ్బులు ఇస్తేనే పనులు చేస్తాం అనే పరిస్థితి దాపురించిందని పలువురు టిడిపి కార్పొరేటర్లు ఆరోపించారు. సోమవారం స్థానిక నియోజక వర్గ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో కార్పొరేటర్లు మాట్లాడుతూ అవినీతికి కేరాఫ్గా పేర్నినాని మారారని ఆరోపించారు. మచిలీపట్నంలో ఆదివారం జరిగిన అఖిలపక్ష సమావేశంలో భోగరాజు పట్టాభి సీతా రామయ్య స్మారక భవనానికి నిర్మాణం కోసం అనుమతులు మంజూరు చేయాలని పేర్ని నాని గాని, కార్పొరేషన్ మేయర్ని కలిసి ఏదైనా అప్లికేషన్ ఇచ్చారా అని వైసిపి నాయకులు చేసిన ఆరోపణలను ఖండిస్తున్నా మన్నారు. భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు మేయర్ ని కలిసి వినతి పత్రం ఇచ్చిన ఫోటోను ప్రదర్శించారు. పేర్ని నానికి ముడుపులు ముడితే ఏ పనైనా జరుగుతుందని ఆ ముడుపులు ముట్టలేదు కాబట్టే భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనం పనులు అనుమతులు ఇవ్వలేదని కార్పొరేటర్లు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ప్రతిపక్ష నేత సమతా కీర్తి, ఉప ప్రతిపక్షనేత అన్నమానంద్, కార్పొరేటర్లు చిత్తజల్లు రాము, దేవరపల్లి అనిత, దింటకుర్తి సుధాకర్, పాల్గొన్నారు.

ఇంటి నుంచే చెత్త విభజన చేయాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి గ్రామ ప్రజలు ఇంటి నుంచే చెత్త విభజన చేయాలని సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి అన్నారు. సోమవారం తెల్లవారుఝామున గ్రామంలోని సాలిడ్ లిక్విడ్ రిసోర్స్ మేనేజ్మెంట్ సెంటరును ఆమె సందర్శించి పరిశీలించారు. గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులు, స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలు, పద్మావతి హాస్పిటల్ సిబ్బంది, మన కోసం మనం ట్రస్ట్ సిబ్బంది కలిసి చెత్తను విభజించారు. ఘన వ్యర్థాలను సంపదగా మార్చారు. సర్పంచ్ కృష్ణకుమారి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ ఇళ్లలో ప్లాస్టిక్ కవర్లను చెత్త డబ్బాలో వేయకుండా వేరుగా ఉంచి పదిహేను రోజులకు ఒకసారి పంచాయతీ సిబ్బందికి ఇవ్వాలని సూచించారు. రోజువారి తడిచెత్తను క్యారీ బ్యాగులో వేసి ముడికట్టి బయట పడేసే అలవాటు మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. తడిచెత్తను తప్పనిసరిగా ఒక డబ్బాలో ఉంచి పంచాయతీ సిబ్బందికి ఇవ్వాలని సూచించారు. తడిచెత్తను ఎస్ఎల్ఆర్ఎం కేంద్రంలో సంపదగా మార్చుతామని, కాబట్టి గ్రామ ప్రజలందరూ సహకారం అందించాలని సూచించారు. శానిటరీ పాడ్స్, పిల్లల, పెద్దల డైపర్స్ ఖచ్చితంగా వేరుగా పంచాయతీ సిబ్బందికి అందచేయాలని సూచించారు. వీటిని రోజువారీ ఇంటి చెత్తలో కలిపేస్తే చెత్త విభజన సమయంలో అత్యంత ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు అందరూ సహకరిస్తే ఎస్ఎల్ఆ ర్ఎం కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ సుందర చల్లపల్లి కన్వీనర్లు డాక్టర్ డి.ఆర్.కె .ప్రసాద్, డాక్టర్ తరిగోపుల పద్మావతి పాల్గొన్నారు.

తోపుడు బండ్లు వితరణగా అందజేస్తున్న వెనిగండ్ల

గుడివాడలో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి - గుడివాడ : టిడిపి జనసేన నాయకులతో కలిసి టిడిపి ఇన్చార్జి వెనిగండ్ల రాము సోమవారం స్థానిక 4వ వార్డులోని శ్రీరామపురంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడివాడ నడిబొడ్డున అత్యంత ఘోరంగా ఉన్న చింతల కాలువ డ్రైన్ దుస్థితిపై సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. అనంతరం నలుగురు చిరు వ్యాపారులకు తోపుడు బళ్ళు అందజేశారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు కాకరాల సురేష్, టిడిపి, జనసేన నాయకులు సాంబశివరావు, వసంతవాడ దుర్గారావు, లింగంప్రసాద్ పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో పతకాలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఆల్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్షిప్ -2024 పోటీల్లో ఉయ్యూరు ఇంగ్లీషుమీడి యం హైస్కూల్ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాల్లో నిలిచారు. జపాన్ షిటో రేయూ కరాటే షుకోశై ఇఇషి ఏపీ ఆధ్వర్యంలో మచిలీపట్నం పోలీస్ ఫంక్షన్ ప్లాజాలో ఆదివారం జరిగిన పోటీల్లో పాఠశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. స్కూల్ ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉయ్యూరు నగర పంచాయతీ చైర్మన్ వల్లభనేని సత్యనారాయ ణ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను అభినం దించారు. విద్యతోపాటు క్రీడల్లో విద్యార్థులను సాధిస్తున్న విజయాలను స్కూల్ డైరెక్టర్ ఎంకె బాబు వివరించారు.

గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఈనెల 16వ తేదీన తమిళనాడు లోని కొంగునాడు పాలిటెక్నిక్ కళాశాల వేదికగా కొంగునాడు ఫెస్ట్ 2కె24 నేషనల్ లెవెల్ టెక్నికల్ సింపోసియంలో గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొని విజయం సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ విద్యార్థులు మెషిన్ లెర్నింగ్ ఇన్ బయోమెడికల్ అనే అంశంపై ధ్రువపత్రాల ప్రదర్శనలో పి.హరిబాబు, ఆర్.విష్ణు వర్ధన్లకు ద్వితీయ స్థానం, చాట్ జి.పి.టి, ఇట్స్ క్యాపబిలిటీస్ అనే అంశంపై ధ్రువపత్రాల ప్రదర్శనలో సి.హెచ్.జగదీశ్ కుమార్, వి.గుణ కార్తీక్ లకు తతీయ స్థానాలు లభించాయన్నారు. ద్వితీయ స్థానం వారికి రూ.2000 నగదుతో పాటు ప్రశంస ప్రతం, తతీయ స్థానం వారికి ప్రశంస పత్రం అందించారని ప్రిన్సిపాల్ తెలియజేసారు. బహుమతులు సాధించిన విద్యార్థులను మరియు వారికి ప్రత్యేక శిక్షణను అందించిన అకాడమిక్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ జివివి.సత్యనారాయణ, ఇ.సి.ఇ బ్రాంచ్ విభాగాధిపతి ఎ.వి.ఎన్.ఎల్.సరోజినీ మరియు అధ్యాపకులను యాజమాన్య సభ్యులు, ఎక్స్క్యూటివ్ మెంటర్ రామాంజనేయులు అభినందనలు తెలిపారు.

నియామకపత్రం అందజేత

ప్రజాశక్తి - గుడివాడ : జాతీయ రెల్లి ఎస్సీ గ్రూప్ కులాల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ధనాల రేణుకఫణీంద్ర ఎంపికవ్వడం అభినందనీ యమని రెల్లి సంఘం నాయకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం విజయవాడలో జరిగిన జాతీయ రెల్లి ఎస్సీ(గ్రూపు కులాల సంక్షేమ సంఘం సమావేశంలో జాతీయ అధ్యక్షులు భూపతి అప్పారావు గుడివాడకు చెందిన ధనాల రేణుకఫణీంద్రకు నియామకపత్రం అందజేశారు. సందర్భంగా రేణుక ఫణీంద్ర మాట్లాడుతూ రెల్లి కులస్థుల సమస్యలపై పోరాటం చేస్తానన్నారు. కార్మికుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు గన్నవరం విద్యార్థి

ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి జి. నాగ బాలాజీ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిమ్మగడ్డ రవీంద్ర భవాని తెలిపారు. అవనిగడ్డ ఉన్నత పాఠశాలలో జరిగిన ఉమ్మడి కృష్ణాజిల్లా స్థాయి సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ ఎంపికలకు హాజరైన బాలాజీ తన అసమాన క్రీడానైపుణ్యం ప్రదర్శించి జిల్లా జట్టుకు ఎంపికైనట్లు భవాని తెలిపారు. పాఠశాలలో 8వ తరగతి విద్యనభ్యసి స్తున్న బాలాజీ క్రమశిక్షణ గల విద్యార్థి గా మెలుగుతూ క్రీడా మైదానంలో నిత్యం సాధన చేసేవాడని వ్యాయామ విద్యా ఉపాధ్యాయులు ధనియాల నాగరాజు తెలిపారు. ఈ నెల 21 నుండి సత్తెనపల్లి లో జరిగే ఆంధ్రప్రదేశ్ అంతర జిల్లాల సబ్ జూనియర్ కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీలలో కృష్ణా జిల్లా నుండి బాలాజీ ప్రాతినిధ్యం వహిస్తాడని నాగరాజు తెలిపారు. ఈ విద్యార్థి సాంఘిక సంక్షేమ వసతిగృహంలో ఉంటాడని, క్రీడలపట్ల, చదువుపట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచేవాడని హాస్టల్ వార్డెన్ ప్రకాష్ అన్నారు. ప్రతిభ కనబరిచిన బాలాజీ ని ఈ క్రీడాకారుడిని ప్రోత్సహించిన వ్యాయామ విద్య ఉపాధ్యాయులు నాగరాజు, మీరా సాహెబ్ లను ప్రధానోపాధ్యాయులు రవీంద్ర భవాని తోపాటు ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

కెయులో ఎన్సిసి విద్యార్థులకు వీడ్కోలు

బహుమతులు అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : కృష్ణా యూని వర్సిటీలో ఎన్సీసీ- సీ సర్టిఫికెట్ ప్రాక్టికల్ ఎగ్జామ్స్ ముగించుకొని ఈ నెల 25 న థియరీ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ఎన్సీసీ- బి సర్టిఫికెట్ విద్యార్థులు వీడ్కోలు సభ నిర్వహిం చారు. ఈ సభలో పాల్గొన్న కృష్ణా విశ్వ విద్యాలయ అసోసియేట్ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ డి. రామశేఖర రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం యూనివర్సిటీ లో 108 మంది ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, ఫార్మసీ కళాశాల విద్యార్థులు ఎన్. సీ. సీ లో శిక్షణ పొందుతున్నారన్నారు. 40 మంది విద్యార్థులు మొదటి సంవత్సరంలో ఉండగా, 25 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరంలో వున్నారన్నారు. 43 మంది విద్యార్థులు తతీయ సంవత్సరంలో ఉన్నారన్నారు. వివిధ కష్ట నష్టాలకు ఓర్చి ఎన్సీసీ సీ సర్టిఫికెట్ పొందటానికి సిద్ధంగా నున్న విద్యార్థులు అభినందనీయులన్నారు. ఈ సర్టిఫికెట్ వలన భవిష్యత్తులో రక్షణ రంగాలలో అనేక ఉద్యోగాలలో రాత పరీక్ష లేకుండా నేరుగా మౌఖిక పరీక్షలకు హాజరయ్యే వెసులుబాటు విద్యార్థులకు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన నత్యాలు ఆహూతులను అలరించాయి. ఈకార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని రెడ్డిపాలెం, గాదేపూడి గ్రామాల్లో ప్రజల మంచినీటి సదుపాయం కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో జలజీవన్ మిషన్ పథకంలో ఇంటింటికీ మంచినీటి కుళాయి సదుపాయం కల్పించుట కొరకు పైపు లైను నిర్మాణానికి సోమవారం ఎంపీపీ కొడాలి సురేష్ శంకుస్థాపన చేశారు. రూ 22 లక్షలతో రెడ్డి పాలెంలో, 27 లక్షలతో గాదేపూడి గ్రామంలో భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కటికల జ్యోతి లత కొండాలమ్మ చైర్మన్ శేషం గోపి ఉప సర్పంచ్ గరికపాటి రాంబాబు , గాదేపూడి సర్పంచ్ వీర్లాల లక్ష్మణ రావు, వార్డు మెంబర్లు, ఆర్.డబ్ల్యు. యస్. ఎ.ఇ. శివాజీ, కార్యదర్శి ఎం. గోవర్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు త్వరగా ఇళ్ల స్థలాలు కేటాయించాలి

కలెక్టర్ డిల్లీరావుకు ఎపిడబ్ల్యుజెఎఫ్ వినతి

ప్రజాశక్తి-విజయవాడ : జర్నలిస్టులకు 3 సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు పంపిణీ చేసేందుకు త్వరగా నిర్ణయం తీసుకోవాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావుకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్), ఆంధ్రప్రదేశ్ బాడ్కస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ (ఎపిబిజెఎ) ఆధ్వర్యాన జర్నలిస్టులు విజ్ఞప్తి చేశారు. ఎపిడబ్ల్యుజెఎఫ్, ఎపిబిజెఎ ఆధ్వర్యాన కలెక్టర్ డిల్లీరావును విజయవాడలోని ఆయన క్యాంపు కార్యాలయంలో సోమవారం జర్నలిస్టులు కలిశారు. జనవరి 6వ తేదీ వరకు రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ వారు స్వీకరించిన దరఖాస్తుల్లో ఎన్‌టిఆర్ జిల్లాకు సంబంధించి 1277 దరఖాస్తులు అర్హమైనవిగా గుర్తించారని కలెక్టర్‌కు నేతలు వివరించారు. గత రెండు మూడు దశాబ్దాలుగా ఎన్‌టిఆర్ జిల్లాతోపాటు విజయవాడ నగరం, చుట్టుపక్కల ప్రాంతాల్లోని వేలాది మంది జర్నలిస్టులు ఇళ్ల స్థలాలకు నోచుకోలేదని పేర్కొన్నారు. గత రెండు మూడు దశాబ్దాల్లో వందలాది మంది జర్నలిస్టులు కొత్తగా ఈ రంగంలోకి వచ్చారని, రాష్ట్ర విభజన తర్వాత ఏర్పడిన రాష్ట్ర రాజధాని ప్రాంతంలో విధుల నిర్వహణకు కూడా వందలాది మంది ఇక్కడికి వచ్చారని పేర్కొన్నారు. ఎప్పటి నుండో స్థలాలకు నోచుకోకపోవడంతో ఇప్పటికే కొందరు సీనియర్ జర్నలిస్టులు ఇప్పటికే రిటైరయ్యారని, మరికొంత మంది రిటైరయ్యే దశలో ఉన్నారని కలెక్టర్‌కు విన్నవించారు. ఈనేపథ్యంలో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందన్న సమాచారంతో ఇళ్ల స్థలాల కేటాయింపులో జాప్యం జరిగే అవకాశం ఉందనే ఆందోళన జర్నలిస్టుల్లో రోజురోజుకూ పెరుగుతోందని పేర్కొన్నారు. దీనిని దష్టిలో పెట్టుకొని జర్నలిస్టులకు త్వరగా ఇళ్ల స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు షేక్ ఖాజావలి, నగర కార్యదర్శి ఎం.బి.నాథన్, ఎపిబిజెఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.వి.రంగారెడ్డి, ఫెడరేషన్ నగర నాయకులు వి.హెచ్.రాజు, పశ్చిమ సిటీ కార్యదర్శి వి.యు.ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలపై కలెక్టర్‌తో చర్చిస్తున్న ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు షేక్ ఖాజావలి, నగర కార్యదర్శి ఎం.బి.నాథన్ తదితరులు

మొదటిపేజీ తరువాయి

వేధింపులు ఆపండి... గుర్తింపు కార్డులివ్వండి

బీసెంట్ రోడ్డులో వీధి వ్యాపారుల ప్రదర్శన

పీడిస్తున్నాయన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో ఒక్కో చిరు వ్యాపారి నుండి సంవత్సరానికి రూ.5 వేలు చొప్పున ఐదేళ్లలో 25 వేల రూపాయలు వసూలు చేశారని తెలిపారు. రాష్ట్రంలో వెయ్యి కోట్ల రూపాయలు వీధి వ్యాపారుల నుండి వివిధ ప్రభుత్వ శాఖలు అధికారికంగా, అనధికారికంగా వసూలు చేశాయని విమర్శించారు. పెద్ద నోట్ల రద్దు, జిఎస్‌టి, కరోనాతో వీధి వ్యాపారుల జీవితాలు అస్తవ్యస్తమయ్యాయని చెప్పారు. ఇప్పటికైనా చిరు వ్యాపారులు అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, జగనన్న తోడు, స్వానిధి పథకాలు కింద రుణాలు, ప్రభుత్వ సహాయం అందించాలని, పెట్టీ కేసుల పేరుతో జరిమానాలు ఆపాలని, బడా కంపెనీల పోటీ, ఆన్‌లైన్ వ్యాపారం నుండి రక్షణ కల్పించాలని, నగరపాలక సంస్థ కాంట్రాక్టర్లు మరుగుదొడ్లలో రుసుము నుండి చిరు వ్యాపారులకు మినహాయింపు ఇవ్వాలని, ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కాశీనాథ్, మురళి, భూలోకం, సుబ్బారావు, లక్ష్మణ, శ్రీను, సూరమ్మ, వీరారెడ్డి, రమేష్, అప్పారావు, సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో అవగాహన, ప్రణాళిక ముఖ్యం

సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తొలిదశలో ఈ నెల 12 నుంచి 16వ తేదీ వరకు 118 మంది ఏఆర్‌వోలకు విజయవంతంగా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ నెల 19న ప్రారంభమై ఐదు రోజుల పాటు జరిగే రెండో విడత కార్యక్రమంలో 124 మంది ఏఆర్‌వోలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. జెసి సంపత్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల విధుల నిర్వహణకు నిబద్ధత, అవగాహన ముఖ్యమని, నామినేషన్ ప్రక్రియ, అర్హత-అనర్హత, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఈవీఎం, వీవీప్యాట్ అడ్మినిస్ట్రేషన్ తదితరాలపై శిక్షణ కార్యక్రమాల ద్వారా స్పష్టమైన అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఆర్‌వో బుక్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు.

రిజిస్ట్రేషన్ బాదుడు !

ఆదాయం వచ్చింది. స్థిరాస్తి లావాదేవీలు రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారిపై గతేడాదితో పోల్చితే రూ.35.79 కోట్ల భారం పడింది.

భూ లావాదేవీల్లో మందగమనం

వ్యవసాయ, రియల్ ఎస్టేట్ భూముల క్రయవిక్రయాల్లో గతేడాదితో పోల్చితే తీవ్ర మందగమనం చోటుచేసుకుంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో పది నెలల కాలంలో 82,763 డాక్యుమెంట్లు రిజిష్టర్ అయ్యాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో పది నెలల కాలానికి 71,954 డాక్యుమెంట్లు రిజిష్టర్ అయ్యాయి. గతేడాదితో పోల్చితే 10,809 డాక్యుమెంట్లు తగ్గాయి. నెలకు సగటున 1,080 డాక్యుమెంట్లు తగ్గాయి. రియల్ వ్యాపారాల్లోనూ, భూ లావాదేవీల్లో మందగమనంతోనే ఈ పరిస్థితి నెలకొన్నట్లు తెలుస్తోంది.

రియల్‌కు ఊతం ఇవ్వని పోర్టు నిర్మాణం

పోర్టు నిర్మాణ పనులు ప్రారంభం అవ్వడం మచిలీపట్నం పరిసర ప్రాంతాల్లో రియల్ వ్యాపారానికి ఊతం ఇస్తుందని వ్యాపారులు ఆశించారు. అయితే పరిస్థితి భిన్నంగా మారింది. మచిలీపట్నం పరిసర ప్రాంతాలకన్నా గుడివాడ, గన్నవరం, కంకిపాడు ప్రాంతాల్లోనే ఎక్కువగా భూ లావాదేవీలు డాక్యుమెంట్లు రిజిష్టర్ అయ్యాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో జనవరి నెలాఖరు వరకు మచిలీపట్నంలో 9078 డాక్యుమెంట్‌లు రిజిస్ట్రేషన్ అవ్వగా గుడివాడలో అత్యధికంగా 10,677, గన్నవరంలో 9974, కంకిపాడులో 9,104 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్‌లు జరిగాయి. రిజిస్ట్రేషన్ శాఖకు మచిలీపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో రూ.36.75 కోట్ల ఆదాయం రాగా గన్నవరంలో రూ. 68.03 కోట్లు, కంకిపాడులో రూ.119.05 కోట్ల మేర ఆదాయాలు వచ్చాయి. జిల్లా కేంద్రంలో మచిలీపట్నం కన్నా కంకిపాడు, గన్నవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అత్యధిక ఆదాయం సమకూరింది.

రేపు 'మాతృభాష ప్రాధాన్యత'పై సదస్సు

విజయవాడ: ఈ నెల 21న అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా 'మాతృభాషల ప్రాధాన్యత' కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ లయోల కళాశాలలో జరిగే సదస్సులో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్, లయోల కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ కిషోర్, తెలుగు అధ్యాపకులు ఆచార్య గారపాటి ఉమామహేశ్వరరావు, వెంకటేశ మాచకనూర్ (కన్నడ), ఇందు మీనన్ (మలయాళం), ఎల్.రామమూర్తి (తమిళం) పాల్గొంటారని పేర్కొన్నారు. కవితాపఠనం కార్యక్రమంలో భట్టు నాగేశ్వరరావు (బంజారా), అక్షత రాజ్ పేర్ల (తుళ), ఆర్.ఆనందం (బదగ), ఆత్రం మోతీరాం (కోలామి), గార రంగనాథం, బండ్ల మాధవరావు, మందరపు హైమవతి (తెలుగు), వాసమల్లి (తోడ), ముల్లెంగడ మాధోశ్ పూవయ్య (కొడవ), రామచంద్రన్ కందమల (ముల్లుక్కురుమ), కొట్నాక్ సాయికుమార్ (గోండి) పాల్గొని తమ కవితలు వినిపిస్తారని తెలిపారు.

3న పల్స్ పోలియో నిర్వహణకు ఏర్పాట్లు : కలెక్టర్

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ

వచ్చే నెల మూడో తేదీన నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని వంద శాతం విజయవంతం చేసేందుకు సమన్వయ శాఖల అధికారులు కృషి చేయాలని, ప్రణాళికతో పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. పల్స్ పోలియో కార్యక్రమ సన్నద్ధతపై సోమవారం కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధ్యక్షతన వర్చువల్ విధానంలో జిల్లాస్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో పాటు ఐసిడిఎస్, కార్మిక శాఖ, పంచాయతీరాజ్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివద్ధి, మెప్మా, ఆర్‌టీసీ, రైల్వే తదితర విభాగాల అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 3న ప్రత్యేకంగా ఏర్పాటు చేసే బూత్ స్థాయిలో పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతుందన్నారు. 4, 5 తేదీల్లో ఇంటింటి సర్వే నిర్వహించి, మిగిలిపోయిన చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 2,48,868 మంది 0-5 ఏళ్ల వయసు చిన్నారులు ఉన్నారని వీరందరికీ పోలియో చుక్కలు వేసేందుకు 1,008 బూత్‌లతో పాటు 34 మొబైల్ బూత్‌లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.అమృత, జిల్లా ఎయిడ్స్ అండ్ లెప్రసీ, టీబీ అధికారి డా. జె.ఉషారాణి, డీపీఎంవో డా. పి.నవీన్, జిల్లా పాఠశాల విద్యాధికారి యూవీ సుబ్బారావు, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అధికారి జి.ఉమాదేవి, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.

ప్రజా సమస్యలకు సానుకూలంగా పరిష్కారం

అధికారులకు ఎన్నికల శిక్షణ కార్యక్రమం నేపథ్యంలో ఈ నెల 19వ తేదీ సోమవారం నాటి స్పందన కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా రద్దు చేయడం జరిగింది. ఇందుకు సంబంధించి కలెక్టర్ డిల్లీరావు పత్రికా ప్రకటనను కూడా జారీ చేశారు. అయితే ఈ విషయం తెలియక కొందరు అర్జీదారులు సోమవారం ఉదయన్నే యథావిధిగా కలెక్టర్ కార్యాలయానికి తరలివచ్చారు. సోమవారం మేరీస్ స్టెల్లా కాలేజీలో ఏఆర్వోలకు ఎన్నికల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి కలెక్టరేట్‌కు చేరుకున్న కలెక్టర్ అక్కడ ఉన్న అర్జీదారులను చూసి తక్షణమే స్పందించారు. హుటాహుటిన అందుబాటులో ఉన్న జిల్లా అధికారులను పిలిపించుకొని అర్జీదారుల నుంచి అర్జీలను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్జీ ఏ శాఖకు సంబంధించిందో ఆ శాఖ జిల్లాస్థాయి అధికారిని ఫోన్ ద్వారా సంప్రదించి సమస్య పరిష్కారానికి సూచనలిచ్చారు. దీంతో అర్జీదారులు సంతప్తి వ్యక్తం చేశారు.

విఎంసి స్పందనకు 19 అర్జీలు

ప్రజాశక్తి-విజయవాడ: ప్రజాసమస్యలను పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. సోమవారం స్పందన కార్యక్రమంలో నగర కమిషనర్ స్వప్నిల్ 19 ఫిర్యాదులు స్వీకరించారు.ఈ సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా నిరభ్యంతరంగా విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో కానీ సచివాలయాల్లో జరిగే స్పందన కార్యక్రమంలో తెలుపవచ్చని అన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి వాళ్ల సమస్యని పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ లో జరిగిన స్పందన కార్యక్రమానికి 19 ఫిర్యాదులు వచ్చాయని అందులో ముఖ్యంగా ఎక్కువ శాతం పట్టణ ప్రణాళిక శాఖకు సంబంధించినవిగా అనధికార ఆక్రమణలకు వచ్చిన ఫిర్యాదులుగా తెలిపారు. కార్పొరేషన్ లో జరిగిన స్పందన కార్యక్రమానికి వచ్చిన 19 ఫిర్యాదులో 6 ఇంజినీరింగ్ శాఖకు సంబంధించినదిగా, పట్టణ ప్రణాళిక కు సంబంధించినవి ఏడు ఉండగా, రెవెన్యూ శాఖకు సంబంధించినవి నాలుగు ఫిర్యాదులు మరియు యుసిడి విభాగానికి రెండు ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

లిక్విడేషన్ ప్రకటన

శ్రీ బాలాజీ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్, మచిలీపట్నం, పరిసమాప్తి గురించి చర్చించుట కొరకు, విభాగ సహకార అధికారి, మచిలీపట్నం కార్యాలయంలో ది. 23-02-2024 తేదీలో ఉదయం 11-00 గం.లకు మహాజనసభ నిర్వహించబడును. సదరు సంఘ సభ్యులు హాజరై ఏమైనా క్లెయిమ్‌లు గాని, అభ్యంతరములు గాని ఉన్నచో తెలియజేయగలరు.

ఇట్లు
(ఆర్.యస్.వీరాస్వామి)
అసిస్టెంట్ రిజిస్ట్రారు/లిక్విడేటర్
సెల్ నెం. 9951572422.

గ్రామ పంచాయితీ కార్యాలయము - కంచికచర్ల

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం.5/2024 **తేది.19.02.2024.**

ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల మండలం, కంచికచర్ల గ్రామ పంచాయితీనకు సంబంధించిన ఈ దిగువ ఉదహరించిన పనులు నిర్వహించుటకు కాంట్రాక్టు ఏజన్సీ పద్ధతి ద్వారా వ్యక్తులు సప్లయి చేయుటకు మరియు ఇతర పనులకు ది.22-02-2024వ తేది ఉదయం గం.10.00 నుండి మధ్యాహ్నం గం.1.00ల వరకు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు షెడ్యూల్డు దాఖలా ధరావత్తు చెల్లించి నిర్ణీత నమూనా నందు స్వీకరించబడును. అదే రోజు సాయంత్రం గం.3.00 ని॥లకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. టెండరు స్వీకరించుట లేక తిరస్కరించుటకు ఏవిధమైన కారణం చూపక వాయిదా వేయు అధికారము పంచాయితీ కార్యదర్శివారికి కలదు. వివరములకు కార్యాలయ పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	ఐటమ్ వివరము	కాలము	చెల్లించవలసిన ధరావత్తు
1	2	3	4
1.	గ్రామ పంచాయితీ ఏరియాలో పారిశుధ్య నిర్వహణ పనులు నిర్వహించుటకు 60 వ్యక్తులు ఒక సంవత్సర కాలము సప్లయి చేయుటకు	ది.1-4-2024 నుండి ది.31-3-2025 వరకు	రూ.5,000/-
2.	గ్రామ పంచాయితీ ఏరియాలో మంచినీటి సరఫరా నిర్వహణ పనులు నిర్వహించుటకు 5 వ్యక్తులు ఒక సంవత్సర కాలము సప్లయి చేయుటకు (నిర్వహణ గ్యాపులు వేయుటకు గుంటలు తవ్వుట మరియు పూడ్చుకొనుట వారే నిర్వహించుకొనవలెను.)	ది.1-4-2024 నుండి ది.31-3-2025 వరకు	రూ.5,000/-
3.	గ్రామ పంచాయితీ ఏరియాలో వీధి దీపముల రిపేరు పనుల నిర్వహణకు ఐటి.ఐ సర్టిఫికేట్ కలిగిన ఒక ఎలక్ట్రీషియన్ ఇరువురు హెల్పర్లు సప్లయి చేయుట.	ది.1-4-2024 నుండి ది.31-3-2025 వరకు	రూ.5,000/-
4.	గ్రామ పంచాయితీ ఏరియాలోని చెత్త ట్రాక్టర్లకు ఐదుగురు (5) డ్రైవర్లను సప్లయి చేయుట (రవాణా శాఖ వారి లైట్ మోటారు వెహికిల్ లైసెన్సు కలిగియుండవలెను.)	ది.1-4-2024 నుండి ది.31-3-2025 వరకు	రూ.1,000/-
5.	గ్రామము మంచినీటి సరఫరా సామాన్లు మరియు పారిశుధ్య నిర్వహణ సామాన్లు సరఫరా చేయుట.	ది.1-4-2024 నుండి ది.31-3-2025 వరకు	రూ.1000/-
6.	గ్రామము నందు వివిధ రకములైన పనులకు అవసరమైన పనులకు జెసిబి సప్లయ్ గంట ఒకటికి	ది.1-4-2024 నుండి ది.31-3-2025 వరకు	రూ.1000/-

గమనిక :- 1) 1 నుండి 4 వరకు గతములో పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) గ్రామ పంచాయితీ ఆర్థిక నిల్వను బట్టి చెల్లింపులు చెల్లించబడును. 3) ఏజన్సీకి ఎటువంటి అడ్వాన్సులు ఇవ్వబడవు.

(సం) శ్రీమతి వేల్పుల సునీత
సర్పంచ్
గ్రామ పంచాయితీ, కంచికచర్ల.

(సం) వి.బ్రహ్మం
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయితీ, కంచికచర్ల.

వాస్తవమని తేలితే చట్టరీత్యా చర్యలు

- విజిలెన్స్ విద్యుత్ శాఖ ఎస్ఐ పి. వెంకటేశ్వరరావు
- 'ప్రజాశక్తి' వార్తకు స్పందన

ప్రజాశక్తి-పెడన : జగనన్న కాలనీలోని విద్యుత్ మీటర్ల ఏర్పాటు చేయడంలో లబ్ధిదారుల నుంచి అధిక రుసుం వసూలు చేస్తున్నారని విచారణలలో తెలితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ విద్యుత్ శాఖ ఎస్ఐ పి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం పట్నంలోని పైడమ్మ కాలనీ, గుడివాడ రోడ్ లో పల్లోటి పబ్లిక్ స్కూల్ వెనుక వైపు ఉన్న రెండు కాలనీలోనూ, విద్యుత్ శాఖ అసిస్టెంట్ కార్యాలయం అలాగే పలు సచివాలయాల్లో విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈనెల 11వ తేదీన 'విద్యుత్ మీటర్ల ఏర్పాటుకు అదనపు వసూళ్లు' అలాగే 19వ తేదీ సోమవారం ప్రచురించిన 'పైసలు ఇవ్వకపోతే పెండింగే' అన్న కథనాలు ప్రజాశక్తి పత్రికలో వెలువరించిన సంగతి పాఠకులకి విధితమే. దీనిపై విజిలెన్స్ విద్యుత్ శాఖ ఉన్నత అధికారులు స్పందించారు. ఈ మేరకు విజిలెన్స్ సిఐ గంగాభవాని ఆదేశాలు జారీ చేయడంతో ఎస్ఐ వెంకటేశ్వరరావు సిబ్బందితో కలిసి ఈ తనిఖీలు నిర్వహించినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోపణలు వచ్చిన ఈ కాలనీలపై సంబంధిత లబ్ధిదారులతో విచారణ చేపట్టామన్నారు. అలాగే వారి వద్ద నుంచి లిఖిత పూర్వకంగా స్టేట్మెంట్ రికార్డ్ చేశామన్నారు. అంతే కాకుండా విద్యుత్ శాఖ ఏఈ కార్యాలయం తో పాటు పలు సచివాలయాలలోని ఆ శాఖకు సంబంధించిన రికార్డులను పరిశీలించామన్నారు. ఈ పరిశీలనను ఉన్నతాధికారులకు పంపిన తర్వాత వచ్చిన నివేదికలో వాస్తవమని తేలితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.

మృతురాలి కుటుంబానికి సాయం

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్:: కార్యకర్తల కుటుంబాలకు ఎమ్మెల్యే వంశీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తారని గూడవల్లి రత్న సుధాకర్ అన్నారు. బాపులపాడు మండలం వీరవల్లి గ్రామానికి చెందిన షేక్ రామ్ తునిషా మతిచెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వంశీ మతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందించమని స్థానిక నాయకులకు తెలిపారు. సోమవారం సచివాలయ కన్వీనర్ మోర్ల ఆంజనే యులుతో కలిసి రత్న సుధాకర్ బాధిత కుటుంబాని పరామర్శించి ఎమ్మెల్యే వంశీ సమకూర్చిన 5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అత్మూరి బాలాజీ, కోడేబోయినబాబి,వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవం

ప్రజాశక్తి పెదపారుపూడి : మండలంలోని చినపారు పూడి గ్రామంలో సోమవారం శ్రీకృష్ణమందిరం ప్రారంభోత్సవ కార్యక్ర మంలో పామర్రు నియోజవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం స్వామి వారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొగం సురేష్, గోళ్ళ సోమేశ్వరరావు, గ్రామ సర్పంచి నగుళ్ళ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

తైక్వాండో పోటీల్లో ప్రతిభ

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించేలా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు తర్ఫీదునివ్వడం అభినందనీయమని సినీ నటుడు సుమన్ అన్నారు. బాపులపాడు మండలానికి చెందిన అలెన్స్యామ్యూల్ హైదరాబాద్లో జరిగిన జాతీయస్థాయి తైక్వాండో పోటీల్లో ప్రతిభ కనబరచి బంగారు పతకం కైవసం చేసుకున్నాడు. హైదరాబాద్ కోట్ల విజయ భాస్కర్రెడ్డి స్టేడియంలో ఆదివారం నిర్వహించిన 4వ జాతీయస్థాయి తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీల్లో 30కేజీల విభాగంలో కుంగ్ఫూ కటాస్లో బంగారుపతకం, కరాటే క్రీడలో సిల్వర్ పతకం కైవసం చేసుకున్నాడని టైగర్ పవర్ క్లబ్ అదినేత వర్రే అంజిబాబు వివరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సినీనటుడు సుమన్ చేతులమీదుగా పతకాలను, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు లక్ష్మి, రవి పాల్గొని విజేతను అభినందించారు.

చెత్తకుండీలో పసికందు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వన్‌టౌన్ శ్రీనివాసమహల్ వెనుక కొండ ప్రాంతంలో చెత్త కుండిలో ఓ పసికందు లభ్యమైన సంఘటన టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం కలకలం సృష్టించింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కొండపైన పడాల వారి వీధిలో 9-34-6/1 డోర్ నెంబర్ దగ్గరలో చెత్త డబ్బాలో అప్పుడే పుట్టిన బతికి వున్న మగ శిశువుని ఎవరో గుర్తు తెలియని వ్యక్తి పడేసినట్లు స్థానికులు తెలిపారు. ఈ నేపథ్యంలో టూటౌన్ సిఐ గణేష్, మహిళా ఎస్.ఐ దేవసుధ సంఘటనా స్థలానికి చేరుకుని గుర్తుతెలియని బతికి ఉన్న మగ శిశువును చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సమాచారం అందించారు. ఆశా వర్కర్లుకి తెలియజేసి, వారి సహాయంతో శిశువును హాస్పిటల్‌కు పంపించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ గణేష్ తెలిపారు. అంతట శిశువును చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వాళ్ళకి అప్పగించినట్లు తెలిపారు.

ఫొటో జర్నలిస్టుపై దాడికి ఖండన

ప్రజాశక్తి-గన్నవరం : అనంతపురం జిల్లా రాప్తాడులో 'సిద్ధం' బహిరంగ సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ బి. కృష్ణపై వైకాపా శ్రేణులు మూకుమ్మడిగా దాడి చేయడం అత్యంత దారుణమైన విషయంఅని దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, ఏపీ డబ్ల్యూ.జె. ఎఫ్ జిల్లా నాయకులు ఎన్.శ్రీనివాస్, బాలస్వామి డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ రాప్తాడు ఘటన ను ప్రతి వారు నిరసించాలన్నారు. సభలో ఫోటోగ్రాఫర్ ను విచక్షణారహితంగా వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు దాడులు చేయడం పాశవికమైన , అనాగరికమైన చర్యగా అభివర్ణించారు. భారతదేశంలో పత్రికా స్వేచ్ఛకు రక్షణ లేకుండా పోయిందని అధికార పక్షం,ప్రతి పక్షం అనే భేదం లేకుండా ఉందన్నారు. ఫోటోగ్రాఫర్ పై దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి వారిని శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. **ప్రజాశక్తి-కోడూరు :** సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే జర్నలిస్టులపై వైసీపీ నాయకుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఉమ్మడి కష్ణా జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కొండవీటి సునీత అన్నారు. ఆంధ్రజ్యోతి జిల్లా ఫోటోగ్రాఫర్ కృష్ణ పై వైసిపి నాయకుల, కార్యకర్తల మూకమ్మడి దాడి సమాజంలో చాలా దారుణమని అన్నారు. **ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ :** జర్నలిస్టులపై దాడులు అరికట్టి వారికి తగిన రక్షణ కల్పించాలని ఏపీయూడబ్ల్యూజే కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు అట్లూరి రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫోటోగ్రాఫర్ కష్ణ పై దాడిని నిరసిస్తూ సోమవారం సాయంత్రం ఏపీడబ్ల్యు ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. హనుమాన్ జంక్షన్ నాలుగు రోడ్లలో నిరసన ప్రదర్శన నిర్వహించిన అనంతరం తాసిల్దార్ కార్యాలయానికి చేరుకుని అక్కడ కొద్దిసేపు ధర్నా చేశారు. దాడులు అరికట్టాలని కోరుతూ బాపులపాడు ఇన్చార్జి తహసిల్దార్ వెంకటరమణ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్ర మంలో రంపెల్లి అచ్యుత్, అక్కినేని శ్రీనివాసఫణీంద్ర, పల్లెపు అంకమ్మబాబు, మెడేపూడి వెంకటేశ్వరరావు, చలమలశెట్టి శ్రీనివాసరావు, మలిశెట్టి సుబ్రహ్మణ్యం, కొమ్మూరి పవన్ పాల్గొన్నారు.

ఉయ్యూరులో కోర్టు నిర్మాణానికి సహకారం : మంత్రి

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరులో జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు అవసరమైన భూమి కేటాయించి భవనం నిర్మించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేశ్ హామీ ఇచ్చారు. ఉయ్యూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక నేషనల్ లాడ్జి కాన్రెన్ హాల్ లో సోమవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇరుకైన అద్దె భవనంలో కోర్టు నిర్వహిస్తున్న నేపథ్యంలో కక్షిదారులు, న్యాయవాదులు, ప్రజలకు అసౌకర్యం కలుగుతుందన్న న్యాయవాదుల విజ్ఞప్తికి స్పందించిన మంత్రి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో ఎకరం భూమి కేటాయించేలా ఆశాఖకు అవ సరమైన ఆదే శాలిస్తానని అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపీచంద్, ఉపా ధ్యక్షుడు పల్లె అశోక్ కుమార్, జనరల్ సెక్రటరీ వసుధారాణి, గుండు శ్రీ కష్ణకుమార్, ఎం ప్రసాదరావు, సూర్యనారాయణ, శ్రీరామ్ తదితర న్యాయవాధులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఎక్కువమంది విభిన్న ప్రతిభావంతులు ఉన్న చోట వారి కొరకు ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని స్వీప్ నోడల్ అధికారి వి.వి.ఫణి కుమార్ తెలిపారు. విభిన్న ప్రతిభావంతులకు, హిజ్రాలకు, వయోవద్ధులకు ఓటు వినియోగంపై స్వీప్ నోడల్ అధికారి వి.వి.ఫణికుమార్ సోమవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫణి కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటును తప్పని సరిగా వినియోగించు కోవాలన్నారు, మీ ఓటు హక్కుని వినియోగించు కోవాలంటే మీ పోలింగ్ కేంద్రం ఏ పాఠశాలలో వుందనేది ముందుగా తెలుసుకోవాలన్నారు. ఓటుహక్కును వినియోగించు కోవటానికి ఎలాంటి ప్రలోభాలకు లొంగకూడదని, ఈ విషయంలో గోప్యత పాటించాలన్నారు. అలాగే ఈ వి ఎం మెషిన్ ల పై అవగహన కలిగి ఉండాలన్నారు. ఇందుకు, జిల్లా కలక్టర్ కార్యాలయ అవరణలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రానికి సందర్శించి అవగాహన పెంపొందించు కోవాలని తెలియచేశారు. ఈ అవగాహన సమావేశంలో విభిన్న ప్రతిభావంతుల శాఖాధికారి బి కామరాజు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురంలో 'పల్లెబాట'

ప్రజాశక్తి-పమిడిముక్కల : వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గ్రామ పంచాయతీల నిర్వీర్యం చేసిందని, గ్రామాలలో తాగునీరు కరెంటు రోడ్లు సరిగా లేవని పామర్రు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా అన్నారు. సోమవారం మండలంలోని కపిలేశ్వరపురం గ్రామంలో పల్లెబాట కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ ప్రజా సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన పార్టీ అని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలు అనేక ప్రవేశపెట్టారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కంచర్ల సురేష్, జక్క శ్రీనివాసరావు, రాజులపాటి శ్రీనివాసరావు, కొల్లూరు బాబ్జి, దేవరపల్లి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ కొడాలి నాని

సచివాలయం, ఆర్‌బికె కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని డోకిపర్రు గ్రామంలో సోమవారం రాత్రి పలు నూతన భవనాలను ఎమ్మెల్యే కొడాలి నాని ప్రారంభించారు. తొలుత గ్రామంలోని శ్రీ నాగేంద్ర స్వామి వారి దేవస్థానంలో ఎమ్మెల్యే కొడాలి నాని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 40 లక్షలతో నిర్మించిన సచివాలయ నూతన భవనాన్ని , అలాగే ఆర్బికే భవనాన్ని , రెండున్నర లక్షల నిధులతో నాగేంద్రపురం కాల్వ గట్టుపై నూతనంగా నిర్మించిన కాలినడక ఐరన్ వంతెనను ఎమ్మెల్యే నాని ప్రారంభించారు. అనంతరం పదిహేను లక్షల జిల్లా పరిషత్ నిధులతో నిర్మించనున్న కళ్యాణ మండప నిర్మాణానికి నాని భూమి పూజ నిర్వహించిశంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాలలో ఎంపీపీ కొడాలి సురేష్,సర్పంచ్ గోసాల జ్యోతి,మండల వైసీపీ కన్వీనర్ సాయన రవి, పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు పాల్గొన్నారు.

అభివృద్ధిపై చర్చకు సిద్ధం : కొనకళ్ల

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : రానున్న 2024 ఎన్నికల్లో ఫ్యాను రెక్కలు విరిచెయ్యడానికి జనం కసితో సిద్ధంగా ఉన్నారని మాజీ పార్లమెంట్ సభ్యులు, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు అన్నారు. సోమవారం స్థానిక పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నారయణరావు మాట్లాడుతూ ఎవరి పరిపాలనలో అభివద్ధి జరిగిందో.. ఎవరి పరిపాలనలో విధ్వంస జరిగిందో ప్రజలకు బాగా తెలుసులన్నారు. అదేవిధంగా నిన్న ఆదివారం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అనంతపురం సిద్ధం సభలో అన్ని బూటకపు ప్రసంగాలు చేసారని ...తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివద్ధి పై తెలుగుదేశం పార్టీ నాయకులు బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నారు. వైసీపీ నాయకులు ఈ బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నారా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ ,రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి బచ్చుల సుబ్రహ్మణ్యం (బోస్),జిల్లా కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్ ,జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ పాల్గొన్నారు

నియోజకవర్గ బృందాలు నియామకం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో సాధారణ ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేం దుకుగాను వివిధ ఎన్నికల అంశాలను పర్యవేక్షించేందుకు బందాలను నియమిస్తూ జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఉత్తర్వులు జారీ చేశారు.భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు వివిధ అంశాలపై 19 మంది నోడల్ అధికారులను కలెక్టర్ ఇప్పటికే నియమించారు.వీరు కాక ఎన్నికలలో డబ్బు, మద్యం, ప్రలోభాల నియంత్రణకు ఈ బందాలు దోహదం చేస్తాయని, తద్వారా ఎన్నికలు పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు వీలవుతుందని తెలిపారు. వీడియో సర్వైలెన్స్ టీం, వీడియో వ్యూఇంగ్ టీం, అకౌంటింగ్ టీం, ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్ టీంలను జిల్లాలో 7 అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా బందాలను కలెక్టర్ నియమించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు గుర్తించుటకు వీడియో బందాలు అభ్యర్థుల ప్రచార కార్యక్రమాలు వీడియో చిత్రీకరణ చేస్తాయని, వీటిని వీడియో వ్యూఇంగ్ బందాలు క్షుణ్ణంగా పరిశీలించి, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు గుర్తించి నివేదికలు సిద్ధం చేస్తాయని తెలిపారు. అకౌంటింగ్ టీం ఎన్నికల నిబంధనల మేరకు అభ్యర్థుల ఎన్నికల వ్యయం పరిశీలించి జిల్లా ఎన్నికల అధికారికి, రిటర్నింగ్ అధికారులకు నివేదికలు అందజేస్తాయన్నారు.ఫ్లయింగ్ స్కాడ్స్ ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై అందే ఫిర్యాదులపై వీడియో బందాల సహాయంతో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తాయన్నారు.స్టాటిక్ సర్వైలెన్స్ టీం ఆయా నియోజకవర్గాల పరిధిలోపల, జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి డబ్బు, మద్యం, కానుకలు అక్రమ రవాణా కాకుండా నిరోధిస్తాయన్నారు.

పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : భార్గవి బూదరాజు వాసిన 'భారతీయ సంస్కృతిలో పిల్లల పెంపకం పరిణామ క్రమం' అనే పుస్తకాన్ని సోమవారం ఉమ్మడి కష్ణా జిల్లా సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్ కుమార్ ఆవిష్కరించారు. ప్రముఖ వ్యాస కర్త భార్గవి బూదరాజు రాసిన భారతీయ సంస్కృతిలో పిల్లల పెంపకం పరిణామ క్రమం అనే పుస్తకాన్ని పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఉమ్మడి కృష్ణా జిల్లా సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భార్గవి మాట్లాడుతూ ఎంతో కాలంగా మన సంస్కతీ సంప్రదాయాలు గురించి తాను కూడా సరళంగా చెప్పాలని, సంప్రదాయంలోని గొప్పదనం, గంభీరత, తియ్యదనం, తనకు తెలిసింది పది మందికి చెప్పాలని ఈ పుస్తకాన్ని ఆవిడ రాశారని తెలిపారు. కిషోర్ కుమార్ మాట్లాడుతూ నేదు సంస్కతులను మారుస్తున్న కాలంలో సంస్కృతి సంప్రదాయాలు, విలువలను చెప్పే ప్రయత్నం చాలా గొప్పదని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వారి భర్త శ్రీ భూదరాజు, వెంకట లక్ష్మీ, నరసింహారావు, చిరంజీవి యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ మోసిన్, తదితరులు పాల్గొన్నారు.

21న మాతృభాషా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఎక్స్‌రే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ –జి.ఆర్.కె. పోలవరపు సాంస్కృతిక సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీన నగరంలోని సంగీత కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషాదిన్సోవ వేడుకలను నిర్వహించనున్నట్లు ఎక్స్‌రే సాంస్కృతిక సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి బి.ఆంజనేయరాజు ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు సంప్రదాయాలు ఉట్టిపడేలా మహిళలచే కోలాటం, గంగిరెద్దుల విన్యాసాలు, తొలి తెలుగు శాసనకర్త మీద బాల బాలికలతో నృత్య ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. దాదాపు 1500 సంవత్సరాల తరువాత మరుగున పడిపోయిన చారిత్రక నగ్నసత్యం తొలి తెలుగు శాసనం, శాసన కర్త గురించి దాదాపు 100 సంవత్సరాల పాఠ్య పుస్తక ప్రచురణలో గల తెలుగు అంశాల గురించి తెలియచేయనున్నట్లు తెలిపారు.

ఎంఎస్ఎంఇపై అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎంఎస్ఎంఇ (మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్) రంగానికి ప్రోత్సాహం అందించేలా జస్ట్ డయల్ సంస్థ పనిచేస్తుందని సంస్థ రీజనల్ ఇన్‌చార్జి కె.ప్రతాప్ కుమార్ అన్నారు. నగరంలోని సంస్థ కార్యాలయం నందు ఎంఎస్ఎంఇ ప్రోత్సాహంపై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ నగరంలోని పలు వ్యాపారస్తుల అభివృద్ధికి, వ్యాపార నిర్వహణలో మెళకువలను అందించేందుకుగానూ పలు అవగాహనా కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు తగిన విధంగా ఆర్థిక భరోసా కూడా కల్పిస్తున్నామని తెలిపారు.

కమిషనర్ దృష్టికి పలు సమస్యలు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మున్సిపల్ కమీషనర్ హేమ మాలినిని పట్టణ మున్సిపల్ కార్యాలయంలో జనసేన నాయకులు సోమవారం కలిసి శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని ప్రజలు పడుతున్న పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. పట్టణంలో భాగమైన అనాసాగరం ప్రజలు పట్టణ ప్రజలతో సమానంగా పన్నులు చెల్లిస్తున్నా నందిగామ టిక్కెట్‌పై ఎక్స్‌ప్రెస్ బస్సు రవాణా సౌకర్యం కల్పించడం లేదని గత కమీషనర్‌కు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోలేదని అన్నారు. హైవే నిర్మాణంలో భూములు కోల్పోయిన వారికి ఇంతవరకు వారికి నష్ట పరిహారం రాలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ 20వ వార్డు కౌన్సిల్ సభ్యులు తాటి వెంకట కృష్ణ, పట్టణ పార్టీ అధ్యక్షులు శివకష్ణ, వీర మహిళా విభాగం నాయకురాలు శ్రీలక్ష్మి యాదవ్, ఉపాధ్యక్షులు స్వామి, శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తెప్పలి కోటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

22 నుంచి సెంట్రల్‌లో పాదయాత్ర

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్

మాట్లాడుతున్న కాశీనాథ్

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో అపరిష్కృతంగా ఉన్న ప్రజాసమస్యలను తెలుసుకొని, వారి పరిష్కార దిశగా ఉద్యమించేందుకు ఈ నెల 22 నుంచి 27 వరకు సిపిఎం ఆధ్వర్యంలో నియోజకవర్గం పరిధిలో పాదయాత్ర శంఖారావం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, దీనిలో ఆయా డివిజన్ల పరిధిలోని ప్రజలు, పార్టీ శ్రేణులు, ప్రజాసంఘాలు, లౌకిక శక్తులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ పిలుపునిచ్చారు. స్థానిక శ్రీ శ్రీ భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆపార్టీ సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు, కార్యదర్శివర్గ సభ్యులు కె దుర్గారావుతో కలిసి కాశీనాథ్ మాట్లాడారు. రోజుకు నాలుగు డివిజన్ల చొప్పున ఈ పాదయాత్ర సాగుతుందని అన్నారు. తొలి రోజు (ఈ నెల 22న) 61వ డివిజన్ ప్రకాష్‌నగర్ సెంటర్‌లో ఆ రోజు ఉదయం పాదయాత్ర ప్రారంభమవు తుందన్నారు. అదే రోజు సాయంత్రం 62,63, 64 డివిజన్లలో కార్యక్రమం జరుగుతుందన్నారు. 23వ తేదీ ఉదయం 29, 31 డివిజన్లు, అదే రోజు సాయంత్రం 36,33 డివిజన్లు, 24వ తేదీ ఉదయం 26,27, 28 డివిజన్లు, సాయంత్రం 1వ డివిజన్ (మూడు కట్టలు), 25వ తేదీ ఉదయం 58,59 జి+3, సాయంత్రం 90, 61వ డివిజన్, 26వ తేదీ ఉదయం 30, 32 డివిజన్లు, సాయంత్రం 58 ఇందిరానాయక్ నగర్, 57 డివిజన్, చివరి రోజు ఈనెల 27వ తేదీ ఉదయం 23,24,25 డివిజన్లలో పాదయాత్ర జరుగుతుందని తెలిపారు. ఈ పాదయాత్రలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు నేతృత్వంలో పార్టీ జిల్లా, నియోజకవర్గ స్థాయి, స్థానిక నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు. నియోజకవర్గం పరిధిలో దీర్ఘకాలంగా పరిష్కారం కాని ప్రజాసమస్యలను తెలుసుకొని, వాటిని పరిష్కరించడానికి దశల వారీగా వివిధ రూపాల్లో ఉద్యమించనున్నట్లు తెలిపారు. ఇళ్లు, ఇళ్ల స్థలాలు, వాటి రిజిస్ట్రేషన్, పట్టాలు, గుణదల ఫ్లైఓవర్, సింగ్‌నగర్ రెండవ ఫ్లైఓవర్, పలు చోట్ల ఆర్‌యుబిలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. పన్నుల భారాలతో, శానిటేషన్, దోమలు, మంచినీటి సమస్యతో నిత్యం ఇబ్బందులు పడుతున్నారన్నారు. మరో వైపు అర్హులైన పేదలకు కూడా నవరత్నాలు అందని ద్రాక్షా పండులాగా తయారయ్యాయని పేర్కొన్నారు. విజయవాడ నగరపాలక సంస్థలో కమ్యూనిస్టులు అధికారంలో ఉన్న 1995-2000 మధ్యలోనే సింగ్‌నగర్ ఫ్లైఓవర్ నిర్మాణం కానీ, నగరంలో బ్రిడ్జీల నిర్మాణం, రాజీవ్‌నగర్, ఎల్‌బిఎస్ నగర్, కండ్రిక తదితర ప్రాంతాల్లో అతి తక్కువ ఫీజులతో పట్టాలిప్పించిన ఘనత ఉందని గుర్తు చేశారు. ఇటువంటి తరుణంలో ప్రజల కోసం పని చేస్తున్న సిపిఎంను రాబోయే ఎన్నికల్లో ఆదరించాలని, ప్రజాసమస్యలు పరిష్కరించడానికి జరిగే ఈ పాదయాత్రలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రిటైనింగ్‌వాల్‌కు శంకుస్థాపన

రిటైనింగ్‌వాల్‌కు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ రాజేష్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక 51వ డివిజన్లోని పోతిన అదెయ్య వారి వీధిలోని కొండపైన సుమారు 17 లక్షల రూపాయల వ్యయంతో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. స్టాండింగ్ కమిటీ మెంబర్, 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ ఆధ్వర్యంలో సోమవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ మాట్లాడుతూ కొండ ప్రాంతంలో రాళ్లు జారిపడి స్థానికులు ఇబ్బందిగా ఉన్న దృష్ట్యా ఈ రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు రిటైనింగ్ వాల్ పనులు ప్రారంభించడంతో హర్షం వ్యక్తం చేసి మరుపిళ్ళ రాజేష్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు, స్థానిక మహిళలు కాంట్రాక్టర్, విఎంసి అధికారులు పాల్గొన్నారు.

పాడి రైతులకు ఉచిత ఫైబ్రోస్కాన్ పరీక్షలు



డాక్టర్లతో చైర్మన్ ఆంజనేయులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పాడిరైతులకు విజయవాడ, మొగల్రాజపురంలో గల అమెరికన్ గ్యాస్ట్రో కేర్ ఆస్పత్రిలో కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో డాక్టర్ అట్లూరి శ్రీదేవి సుమారు 70 మంది కృష్ణా మిల్క్ యూనియన్ పాడి రైతులకు ఉచిత ఫైబ్రో స్కాన్ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ లివర్ ఆరోగ్యం గురించి తెలుసుకునేందుకు అత్యాధునిక ఫైబ్రో స్కాన్ పరీక్షలను పాడిరైతులకు ఉచితంగా అందించడం హర్షణీయమన్నారు. ఈ వైద్య సేవలందించిన డాక్టర్ అట్లూరి శ్రీదేవికి, ఆసుపత్రి సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కృష్ణా మిల్క్ యూనియన్ మహిళా పాడి రైతులకు ఈ ఫైబ్రో స్కాన్ పరీక్షలు ఉచితంగా నిర్వహించాలని డాక్టర్ అట్లూరి శ్రీదేవిని కోరగా సమ్మతించారు.

21న ఐటిఐ కళాశాలలో జాబ్‌మేళా

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ – జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, స్కిల్ డెవలప్మెంట్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు ఈ నెల 21వ తేదీ (బుధవారం) విజయవాడలోని ప్రభుత్వ ఐ.టి.ఐ కళాశాల ప్రాంగణంలో మేగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి విక్టర్ బాబు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ మెగా జాబ్ మేళాలో(15) కంపెనీలు పాల్గొంటాయన్నారు. అరబిందో, సంతోష్ మోటార్స్, తదితర కంపెనీలుంటాయన్నారు. జిల్లాలోని పదో తరగతి ఐటిఐ డిప్లొమా ఇన్ మెకానిక్స్, ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు నిరుద్యోగులు పూర్తి బయోడేటా, ధృవ పత్రాలు జిరాక్స్ కాపీలు, ఆధార్ కార్డుతో నేరుగా ఇంటర్వ్యూకి హాజరుకావాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.12,000 నుండి 25,000 వరకు వేతనం లభిస్తుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు వెబ్‌సైట్‌లో వివరాలను నమోదు చేసుకోగలరని తెలిపారు. ఇతర వివరాలకు 8142416211నెంబర్ కి సంప్రదించవచ్చు చెప్పారు.

నేడు ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై ధర్నా

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నాలుగేళ్లుగా ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పట్ల నిర్లిప్తత ప్రదర్శిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యోగుల ఐక్యతా శక్తిని చాటే సమయం ఆసన్నమైందని, మంగళవారం ధర్నాచౌక్‌లో జరిగే మహాధర్నాకు జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, ఉపాధ్యాయులు, ఔట్సోర్సింగ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ మహా ధర్నాతో ప్రభుత్వాని కి మన శక్తి నీ చాటి చెబుదామని ఎన్టీఆర్ జిల్లా జెఎసి చైర్మన్ ఎ. విద్యాసాగర్ ఉద్యోగులకు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రాష్ట్ర జేఏసీ ఇచ్చిన నిరసన కార్యాచరణ పిలుపుమేరకు భోజన సమయంలో నిరసనలు, ఉన్నతాధికారులకు విజ్ఞాపనలు తెలిపామన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఆర్థిక, ఆర్థికేతర, సామాజిక సమస్యలను ఉద్యోగులు మరొకసారి గుర్తు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా తమ ఉద్యోగులకు ప్రభుత్వం నుంచి హక్కుగా వివిధ పద్దుల కింద రావలసిన బకాయిల జాబితాను ప్రకటించారు.

నిరసనలో పాల్గొన్న స్థానికులు, పాస్టర్లు

ముస్లిం, క్రైస్తవులపై దాడులకు నిరసన

ప్రజాశక్తి - విస్సన్నపేట : క్రైస్తవులపైన, క్రైస్తవ మందిరాలపైన, దైవ సేవకుల పైన, ముస్లిం మైనార్టీలపైన జరుగుతున్న దాడులకు నిరసన తెలియచేస్తూ గ్లోబల్ తెలుగు పాస్టర్స్ అసోసియేషన్ తరపున పాస్టర్ కమలాకర్, పాస్టర్ యిర్మియా, యోహాను, అన్ని సంఘాల క్రైస్తవ సమన్వయ మండలి తరుపున మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు.

మండల పరిషత్ నిధుల దుర్వినియోగంపై వినతి

ప్రజాశక్తి - విసన్నపేట : విసన్నపేట మండల పరిషత్‌లో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో జనసేన మండల పార్టీ ఆధ్వర్యంలో మండల పరిషత్తు నిధులు దుర్వినియోగం అవుతున్నాయని నిధుల దుర్వినియోగంపైన సమగ్ర విచారణ జరపాలని స్పందనలో విస్సన్నపేట తహశీల్దార్‌కి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు షేక్ యాసిన్, పట్టణ అధ్యక్షులు నందమూరి వెంకటేశ్వరరావు, కార్యదర్శులు కనపర్తి రమేష్, పరసా సతీష్, చింతల పండు తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ చెస్ టోర్నీలో వివేకానంద విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - మైలవరం : ఎన్టీఆర్ జిల్లా ఓపెన్ చెస్ టోర్నమెంట్ అండర్ 7 భాగంలో మైలవరం వివేకానంద విద్యార్థి ఆదూరి సర్జన్ ప్రథమ బహుమతి గెలుచుకున్నట్లు ఆ పాఠశాల కరెస్పాండెంట్, ప్రిన్సిపాల్ పి.రాజారెడ్డి, ఎం.శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18న విజయవాడ డాన్‌బాస్కో స్కూల్లో జరిగిన ఎన్టీఆర్ జిల్లా ఓపెన్ చెస్ టోర్నమెంట్‌లో తమ పాఠశాల విద్యార్థి ప్రథమ బహుమతి గెలుచుకున్నాడని తెలిపారు. సర్జన్‌ను ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బండి రామారావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.

'ఐడిబిఐ' ఎఫ్‌డి పథకం ప్రారంభం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఐడిబిఐ బ్యాంక్ ఉత్సవ్ ఫిక్సెడ్ డిపాజిట్ (ఎఫ్‌డి) పథకం కింద ప్రత్యేక రేట్లను అందిస్తున్నట్లు బ్యాంకు రీజనల్ ఇన్‌ఛార్జి కె.ఎం.కె.రామేశ్వర్ తెలిపారు. లబ్బీ పేటలోని బ్యాంకు కార్యాలయంలో ఆయన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ బ్యాంకు స్పెషల్ లిమిటెడ్ పీరియడ్ ప్రకారం 300 రోజుల ఎఫ్‌డి పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. దీని ద్వారా 7.55 శాతం వార్షిక గరిష్ట వడ్డీని అందిస్తున్నట్లు తెలిపారు. సరికొత్త ఉత్సవ్ ఎఫ్‌డి పథకం, తక్కువ వ్యవధిలో ఆకర్షణీయమైన రేట్లను కోరుకునే వినియోగదారులకు ఈపథకం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే 375 రోజులు, 444 రోజులకు ప్రస్తుతం ఉన్న ఉత్సవ్ ఎఫ్‌డి రేట్లు వరుసగా 7.60 శాతం, 7.75 శాతం వరకు వడ్డీ రేట్లను అందిస్తున్నామని వినియోగదారులు సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.